

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 24 ఏప్రిల్ 2025 పేజీలు : 04


# పెనుకొండకు అంతర్జాతీయ కీర్తి కియా కంపెనీ సహకారంతో అభివృద్ధి

## రూ. రెండు కోట్ల నిధులతో ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరికరాలు మంత్రి సవిత

పెనుకొండ ఏప్రిల్ 23 ప్రభాతవార్త

పట్టణానికి అంతర్జాతీయ కీర్తి తెచ్చుకుని,ప్రపంచ పటంలో నిలిచిందని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. మండలంలోని అమ్మవారుపల్లి లో బుధవా రం హాలో అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించి తద ంతరం సభలో అమె మాట్లాడారు . సభలో కియా సీఈ వో కప్ ధాంగ్ లీ,లీగల్ అడ్వైజర్ యాంగ్లీమాలు పాల్గొన్నారు. సభలో మంత్రి సవిత మాట్లాడుతు పెనుకొండ పేరు దేశ విదేశాల్లో వినిపించేలా చేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు ,గత వైసిపి హయంలో దోచుకొ,దాచుకో అనే విధంగ పాలన చేసారని,నాడు ఎన్నో పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ నుండి జగన్ ట్యాక్స్ కు భయపడి పారిపోయా యని,మళ్ళి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిశ్రమలతో పాటు,రాష్ట్రం అభివృద్ధిలో నడుస్తోం దన్నారు.,గొల్లపల్లి రిజర్వాయర్, కియా పరిశ్రమతో ఇక్కడి ప్రాంతం అభి వృద్ధి చెందిందని,లక్ష మందికి ప్రత్యక్షంగా ,పరోక్షంగా ఉపాధి దొరికిం దన్నా రు, కియా కార్ల పరిశ్రమ యాజమాన్యం వారు సామాజిక బాధ్యతలో భాగం గా అమ్మవారిపల్లిలో నీటి సమస్య తీర్చడానికి రెండు ఓవర్ హెడ్ ట్యాంకు లతో పాటు,మోడల్ అంగ న్వాడి సెంటర్ నిర్మిస్తున్నారు.సుస్థిర అభివృద్ధిని నడిపించడానికి మరియు చుట్టుపక్కల గ్రామాల నివాసితుల జీవన నాణ్య తను మెరుగుపరచడానికి కీయా కంపెనీ సహాయం అంది స్తోంద న్నారు. కియా సోషల్ కంట్రిబ్యూషన్స్ కింద, కంపెనీ స్థానిక సమా జాల వివిధ అవసరాలను తీరుస్తుందని ప్రధానంగా పర్యావర ణం, ఆరోగ్యం, విద్య మరియు సమాజ అభివృద్ధిపై దృష్టి సారిస్తుందన్నారు ప్రజల శ్రేయస్సు మరియు సమాజ సమగ్ర అభివృద్ధికి కీయా కంపెనీ తోడ్పడుతొందని తెలిపారు.పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి సి ఎస్ ఆర్ నిధుల కింద 2 కోట్లతో



పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశా లలో ఓపెన్ జిమ్ ను ప్రారంభిస్తున్న మంత్రి సవిత



పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశా లలో ఓపెన్ జిమ్ ను ప్రారంభిస్తున్న మంత్రి సవిత

ఆధునిక వైద్య పరికరాలు అందిచడం శుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప కీయా యాజమాన్య ప్రతి నిధులు కూటమి నాయ కులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవిశ్వాస తీర్మానంలో చక్రం తిప్పిన ఎమ్మెల్యే కందికుంట

- మూజువానితో ఓటింగ్‌తో మున్సిపల్ చైర్‌పర్సన్ పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం
- అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా ఓటింగ్ వేసిన 25 మంది కౌన్సిలర్లు
- ఇది ప్రజా విజయం స్పష్టం చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



మూజువాని ఓటుతో అవిశ్వాస తీర్మాణంకు మద్దతు తెలుపుతున్న కౌన్సిలర్లు

కదిరి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

కదిరి మున్సిపల్ చైర్ పర్సన్‌పై బుధవారం జరిగిన రాజకీయ పరిణామాలలో భాగంగా వార్డు కౌన్సిలర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మొత్తం 25 మంది వార్డు కౌన్సిలర్లు చైర్‌పర్సన్‌కి వ్యతిరేకంగా ఓటింగ్ వేసి ప్రస్తుత చైర్ పర్సన్‌ను గద్దె దింపారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నేతృత్వంలో జరిగిన ఈ చైర్ పర్సన్ నేటి అవిశ్వాస తీర్మాన కథకు తెర దించినట్లైంది. ఈ సందర్భంగా తొలుత విహార యాత్రకు వెళ్లిన కౌన్సిలర్లందరూ బస్సు లో నుంచి నేరుగా కదిరి మున్సిపాలిటీ కార్యాలయము వద్ద దిగి అవిశ్వాస తీర్మాన ఓటింగ్‌కు హాజరయ్యారు. ఇందులో చైర్మన్‌తో పాటు మిగతా పదిమంది కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. కోరం ఉండడంతో యధావిధిగా అవిశ్వాస తీర్మానం సభ సంబంధిత అధికారులు ప్రారంభించారు. ఇందులో మొత్తం కౌన్సిలర్ అందరూ ప్రస్తుత చైర్మన్‌కు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానానికి తామంత కట్టుబడి ఉన్నామని తప్పనిసరిగా చైర్మన్ మార్పు జరగాలని అందుకే తాము అందరూ కలిసికట్టుగా ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలపడం జరిగిందన్నారు. అనంతరం ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి ఆర్డిఓ వివిఎస్.శర్మ కౌన్సిలర్ల మద్దతు సంపూర్ణంగా ఉండడంతో చైర్‌పర్సన్‌పై ప్రవేశపెట్టిన తీర్మానాలపై సంతకాలు చేశారు. తదుపరి చైర్ పర్సన్ ఎన్నికల తేదీ ఖరారు చేసి అప్పుడు ఎన్నికలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

### ఇది ప్రజా విజయం : విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట

ప్రస్తుతం చైర్ పర్సన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం పూర్తిగా ప్రజా విజయమని, దీనికి అన్ని వర్గాలు సంపూర్ణంగా మద్దతు తెలిపి సహకరించా లన్నారు. ప్రస్తుతం నాలుగేళ్ల మునిసిపల్ పాలనలో వార్డుల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉందన్నారు. ప్రస్తుతం కదిరి మున్సిపల్ ప్రజలు మార్పును కోరుకుని మంచి నాయకత్వాన్ని ఆకాంక్షిస్తున్నా రన్నారు. అందువల్ల ప్రస్తుత చైర్మన్ గద్దె దింపి వచ్చే నెల రోజుల్లో మంచి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్‌ను ఎన్నుకునే బాధ్యత కౌన్సిలర్లకే వదిలిపెడుతున్నా మన్నారు. కదిరి మున్సిపాలిటీలో అభివృద్ధి శూన్యమని మున్సి పాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారు, అందుకే మున్సిపాలిటీని ఆధునీకరించి కోట్లాది రూపాయల నిధులను ఇస్తున్నారని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. కావున కలిసికట్టుగా అందరూ అభివృద్ధికి సహకరించి కదిరి మున్సిపాలిటీని అభివృద్ధి దిశగా పోయేందుకు ముందుకు రావాలని కందికుంట హితవు పలికారు. కాగా ప్రస్తుత చైర్పర్సన్ మార్పు విషయంలో కందికుంట తనదైన శైలిలో పావులు కదిపారు. కౌన్సిలర్‌లని ఏకతాటిపై నడిపి చైర్మన్ గద్దె దింపడంలో తనదైన మార్కు చూపించి చక్రం తిప్పాడు. కందికుంట విశేష కృషివల్లే ప్రస్తుత చైర్పర్సన్ గద్దె దిగిపోవడానికి ప్రధాన కారణంగా నిలుస్తుందని కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టాలని కోరిన

# మడకశిర మున్సిపల్ కౌన్సిలర్లు



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లు

పుట్టపర్తి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

మడకశిర మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు మున్సిపాలిటీని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, వెంటనే అశిశ్వాస తీర్మాణం ప్రవేశ పెట్టాలనికోరుతూ 13 మంది మున్సిపల్‌కౌన్సిలర్లు బుధవారం శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్‌కు ఫారం-1 పత్రం సమర్పించారు. అనంతరం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తెలుగుదేశం ప్రభుత్వానికి తాముకూడా అండదండలుగా ఉంటూ మున్సిపాలిటీ అభివృద్ధికి పాటు పడాలన్నసంకల్పంతో స్థానిక యువ ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలపై ఉన్ననమ్మకంతో తాము 7 మంది కౌన్సిలర్లు వైసిపి నుండి టిడిపిలోకి చేరయడం జరిగిందన్నారు. ఎటువంటిస్వార్థం లేకుండా మడకశిరను అభివృద్ధి పరచాలన్న ఏకైక లక్ష్యంతో తాము తెదేపాలో చేరినట్లు తెలియజేశారు. తాము నాలుగు సంవత్సరాలుగా కౌన్సిలర్లుగా పనిచేశామని, ఎటువంటి గ్రాంట్లు, కానీ, అభివృద్ధి పనులు కానీ జరగలేదని తెలియజేశారు. అలాగే ఎస్‌సి వర్గీకరణచేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి డా.శ్రీనివాసమూర్తి, కౌన్సిర్లు నరసింహరాజు, ఉమాశంకర్, శ్రీనివాసులు, సుధాకర్ నాయక్, శుభ ద్ర, నాగేంద్ర, లక్ష్మయ్య, ఓబులమ్మ, వెంకటలక్ష్మమ్మ, ప్రభావతి, ప్రియాంక, పారవ్వమ్మ, సుజాతమ్మ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.






# పార్టీ మనకు ఎంతో ఇచ్చింది.. మనం పార్టీ కోసం పని చేయాలి

- ప్రభుత్వానికి ప్రజలకు వారదిగా పని చేయాలన్న సునీత - పార్టీ క్యాడర్‌కు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

అనంతపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త బ్యూరో

తెలుగుదేశం పార్టీ మనకు ఎంతో గౌరవాన్ని, ఎన్నో పదవుల్ని ఇచ్చిందని, మనం కూడా పార్టీకోసం అదే విధంగా పని చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత క్యాడర్ కు దిశానిర్దేశం చేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఆరు మండలాల టీడీపీ నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీడీపీ సభ్యత్వం కార్డుల పంపిణీలో రాప్తాడు నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని.. ఇది మీ కృషి వలనే సాధ్యమైందన్నారు. 83వేల 5వందల మందికి సభ్యత్వం తీసుకోగా.. వారిలో 75వేల మందికి పైగా సభ్యత్వం కార్డులు రాగా నిన్నటివరకు సుమారు 40వేలకు పైగా కార్డులు పంపిణీ చేసినట్టు తెలిపారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో కుటుంబ సాధికార సారదుల (కేఎస్ఎస్) నియామకం చేయాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ ఇప్పటికే పూర్తి కావాల్సి ఉన్నా.. కొన్ని చోట్ల నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. నియోజకవర్గంలో మొత్తం 4వేల 2వందల 84 మంది కుటుంబ సాధికార సారధులను నియమించాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 3వేల 822మందిని నియమించారన్నారు. మిగిలిన వారిని మరో నాలుగైదు రోజుల్లో నియమించాలన్నారు. మరోవైపు కో కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిల నియామకం కూడా చేయాల్సి ఉందన్నారు. దీనిపై కూడా త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. ఓటర్ జాబితాలో చేర్పులు మార్పులపై కూడా దృష్టి సారించాలని సూచించారు. కొన్ని చోట్ల పార్టీ విషయాల్లో నిర్లక్ష్యంగా ఉన్న వారిపై ఎమ్మెల్యే సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కోసం మనమంతా కష్టపడి పని చేయాలని.. ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. అధిష్టానం మనపై ఏ బాధ్యత ఉంచినా.. అది మనం పూర్తి చేయాలన్నారు. మరోవైపు మీ ప్రాంతంలో ప్రజల సమస్యలు తెలుసుకుని.. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. మనం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉండాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# జిల్లా స్థానం పెరిగింది...ఉత్తీర్ణత శాతం తగ్గింది

- గత ఎడాది 80.93శాతం, ఇప్పుడు 70.07 శాతం ఉత్తీర్ణత - దాదాపు పది శాతం తగ్గిన ఉత్తీర్ణత - ఫలితాలపై జేసీ అసంతృప్తి
- రాష్ట్రంలో అనంతపురం జిల్లాకు 23వ స్థానం - ఓపెన్‌స్కూల్ ఇంటర్‌లో 22.65, పదో తరగతిలో 5.24 శాతం ఉత్తీర్ణత



అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

పదో తరగతి పరీక్షల ఫలితాలు బుధవారం విడుదల అయ్యాయి. గత ఎడాది కంటే రాష్ట్రంలో జిల్లాకు స్థానం పెరిగింది. కానీ దాదాపు పది శాతం ఉత్తీర్ణత తగ్గింది. ఓపెన్‌స్కూల్ పరీక్షల ఫలితాల్లో గత ఎడాది కంటే ఈ సారి 37 శాతం ఉత్తీర్ణత తగ్గడం గమనార్హం.

2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి మార్చి 17వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 30,700 మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 21,510 మంది విద్యార్థులు పాస్ కావడంతో 70.07 శాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో బాలికలు 74.80 శాతం, బాలురు 65.56 శాతం ఉత్తీర్ణత కావడం విశేషం. అయితే గత ఎడాది పదో తరగతి ఫలితాల్లో 80.93 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో జిల్లాకు 24వ స్థానం దక్కింది. ఈ ఎడాది ఫలితాల్లో జిల్లాకు 23వ స్థానం తక్కడం విశేషం.

### ఓపెన్ స్కూల్ ఫలితాలు చాలా ఘోరం :

2024-25 విద్యాసంవత్సరంలో ఓపెన్‌స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 1 నుండి 15వ తేదీ వరకు జరిగాయి. ఈ పరీక్షలకు 2980 మంది, మార్చి 17 నుండి జరిగిన ఓపెన్‌స్కూల్ పదో తరగతి పరీక్షలకు 1111 మంది విద్యార్థులు హాజరైయ్యారు. ఇంటర్ ఫలితాల్లో 2795 మంది విద్యార్థులకు 633 మంది పాస్ కావడంతో 22.65 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో జిల్లాకు 22వ స్థానం దక్కింది. అలాగే పదో తరగతి ఫలితాల్లో 955 మంది విద్యార్థులలో 50 మంది మాత్రమే పాస్ కావడంతో 5.24 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో జిల్లాకు 23వ స్థానం దక్కింది. గత ఎడాది ఓపెన్ పరీక్షల ఫలితాల్లో 65 శాతం ఉత్తీర్ణత సాధించడంతో రాష్ట్రంలో జిల్లాకు 11వ స్థానం దక్కింది. గత ఎడాదితో పోలిస్తే 37 శాతం శాతం ఉత్తీర్ణత తగ్గింది.

### రీకౌంటింగ్-రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తులు ఆహ్వానం :

పదో తరగతి పరీక్షలకు సంబంధించి రీకౌంటింగ్ కోసం రూ.500, రీవెరిఫికేషన్ ద్వారా జజవాబు పత్రం నకలు కావాల్సినవారు రూ.1000లను ఈనెల 24వ తేదీ నుండి మే 1వ తేదీ లోపు సంబంధిత పాఠశాల హెచ్ఎం లాగిన్ ద్వారా మాత్రమే దరఖాస్తు కోసుకోవాలని, రుసుము చెల్లించి నేరుగా జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి లేదా బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వారికి పోస్ట్ ద్వారా మరియు వ్యక్తిగతంగా స్వీకరించబడవు అని, ఎట్టి పరిస్థితుల్లోనూ సిఎఫ్ఎంఎస్ సిటిజన్ చలాన్ ద్వారా ఫీజు చెల్లింపులు జరగవు అని, ఆమోదించబడవు అని, తిరిగి చెల్లించబడవు మరియు బాధ్యత వహించబడదు అని డీఈవో ఎం.ప్రసాద్ బాబు తెలిపారు.

### మే 19 నుండి సప్లిమెంటరీ పరీక్షలు :

పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు పాస్ కావడానికి ప్రభుత్వం మరో అవకాశం కల్పిస్తుందని

మిగతా 3లో...














02ATP27_02ATP27.qxd 23-04-2025 PM 10:29 Page 1



## పది ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

హిందూపురం టౌన్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్, ఏవోలు

పట్టణంలోని నారాయణ ఒలంపియాడ్, ఇ టెక్నో పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు నారాయణ పాఠశాలలో చదువుతున్న గాలి శ్రవస్తి 600 మార్కులకు గాను 598 మార్కులు సాధించింది, హేమంత్ 595, తేజ చరణ్ 591, అదేవిధంగా నారాయణ ఈ టెక్నో పాఠశాలలో కే వైష్ణవి 600 మార్కులకు గాను 593 మార్కులు సాధించింది, నిహారిక 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించింది. హిందూపురంలో ని నారాయణ విద్యార్థులు పది ఫలితాలలో ప్రతిభ కనపరచడంతో నారాయణ ఇ టెక్నో, ఒలంపియాడ్ పాఠశాలలలో సంబరాలు జరుపుకున్నారు ఈ మేరకు నారాయణ ఏటీఎం రమేష్ బాబు, ప్రిన్సిపల్ రాజేష్, ప్రభాకర్ రెడ్డి, కోఆర్డినేటర్ ప్రేమ సాగర్, ఒలంపియాడ్ ఏవో నవీన్ కుమార్, ఇ టెక్నో ఏవో ముత్యాలు, అకాడమిక్ డీన్ పరమేష్, తౌసిఫ్, జగదీష్, వైస్ ప్రిన్సిపల్ సువర్ణ, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## చైన్ స్నాచర్ల అరెస్ట్

హిందూపురం టౌన్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ మహేష్, సిఐలు

హిందూపురం పట్టణంలో పలుచోట్ల చైన్ స్నాచింగ్ లకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులను బుధవారం హిందూపురం రెండవ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు కేసుకు సంబంధించి హిందూపురం డిఎస్పి కె.వి మహేష్ వివరాలను వెల్లడించారు ఈ సందర్భంగా డిఎస్పీ మహేష్, సిఐలు కరీం, జనార్ధన్ లు మాట్లాడుతూ బుధవారం ఉదయం ఆటోనగర్ క్రాస్ వద్ద హిందూపురం రెండవ పట్టణ పోలీసులు రూరల్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ చైన్స్ స్నాచింగ్ కేసులో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో ఆఫీసుల్లా అలియాస్ హఫీస్, దాదా కలందర్ అలియాస్ షేరు, లక్ష్మిదేవి అలియాస్ లక్ష్మిలను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు. నిందితులు ఒంటరి మహిళలను టార్గెట్ చేసి చైన్లు దొంగలించే వారని దొంగలించిన సొత్తును ముగ్గురు కలిసి పంచుకున్నట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. హిందూపురం పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.

## శెట్టూరు మండలం టాపర్‌గా మహేష్

శెట్టూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి ఫలితాలు బుధవారం వెలువడగా మండలం టాపర్‌గా వడ్డే వెంకటేసులు వడ్డే ఈరక్కల కుమారుడు మహేష్ 600 మార్కులకు 584 మార్కులను సాధించి మండలంలో టాపర్ గా నిలిచారు. ఈ విద్యార్థి మండల పరిధిలోని లక్ష్మంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నా డని తల్లిదండ్రులుఆగ్రామ ప్రజలు ఆపాఠశాలఉపాధ్యాయులుహర్షం వ్యక్తం చేశారు.అయితే మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ బాలికల పాఠశాలలో38మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయగా28మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అందులో జీ. లక్ష్మీ అనేవిద్యార్థి600లకు452మార్కులను సాధించి ఆ పాఠశాల టాపర్ గా నిలిచారని యస్ ఓ. లలిత తెలిపారు.అయితే కనుకూరు శెట్టూరు యాటకల్లు మాకొడికి బొచ్చుపల్లి తిప్పనపల్లి చిన్నంపల్లి చెర్లోపల్లి ల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు అరకొరగా ఉత్తీర్ణులైయ్యారన్ని తెలియజేశారు.

## కడదరపల్లి దుర్గన్న మృతికి సంతాపం

బ్రహ్మ సముద్రం ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ఆర్థిక సాయం చేస్తున్న తెదేపా నాయకులు

బ్రహ్మసముద్రం మండలం పరిధి లోని కోనాపురంకు చెందిన దుర్గన్న మృతి చెందగా, ఎమ్మెల్యే శ్రీ అమిలినేని సురేంద్ర బాబు గారు సూచనలు మేరకు టీడీపీ మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు ఆదేశాల మేరకు స్థానికసర్పంచ్ వనిత మల్లికార్జున ఆధ్వర్యంలో కోనాపురం గ్రామంలో ఉన్న టిడిపినాయకులు దుర్గన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం వ్యక్త చేశారు. బాధిత కుటుంబానికి రూ. 7000 ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కరేగౌడ, డీలర్‌నల్లమల్ల, వర్డ్‌సభ్యులు గోపి,పాపంపల్లి తిప్పేస్వామి, హనుమంతు, దండు కరేగౌడ దండు తిప్పేస్వామి, గొల్లపల్లి మల్లప్ప వన్నూరుప్ప నాగరాజు బర్రి తిప్పేస్వామి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో పిల్లలపల్లి విద్యార్థుల ప్రభంజనం

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 23 ప్రభాతవార్త



పిల్లలపల్లి విద్యార్థినులు

మండలంలోని పిల్లల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో ఉత్తమమైన ఫలితాలతో ప్రభంజనం సృష్టించారు. గ్రామానికి చెందిన జు. చందన 555/600 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది . ఇక జు.శ్వేత 502/600 జు.గంగోత్రి487/600 లు మార్కులతో పాఠశాల స్థాయిలో ద్వితీయ తృతీయ స్థానాలతో ఉత్తీర్ణత సాధించారు. ఉన్నత పాఠశాలగా అప్డేట్ పొందిన మొదటి సంవత్సరంలోని మొత్తం 18 విద్యార్థులకు గాను పదిమంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థుల విజయానికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులకు, పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం వహించిన ఎస్ఎంసి సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఈ అశోక్ కుమార్ తెలియజేశారు. మండల కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి 37 మంది విద్యార్థులకు గాను 20మంది విద్యార్థులపాస్ 17మంది ఫెయిల్ అయినట్లు ఎస్.ఓ మహాలక్ష్మి తెలిపారు కేజీబీవీ పాఠశాల టాపర్ కావ్య 483 మార్కులు సాధించగా రెండవ స్థానంలో స్పందన 471 మార్కులు సాధించారు మూడవ స్థానంలో స్నేహ 446 మార్కులు సాధించినట్లు తెలిపారు మండల వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షల్లో 470 మంది పరీక్షలు రాయగా అందులో 250 మంది పాసైనట్టు 220 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు మండల వ్యాప్తంగా 53.19 పర్సెంటేజ్ వచ్చినట్టు ఎంఈఓ ఓబుళపతి తెలిపారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 583 మార్కులు సాధించిన వీణ

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 23 ప్రభాత వార్త

పట్టణములోని కరణం చెక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో 290 మంది విద్యార్థులు హాజరుకాగా 140 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధమనేని శ్రీనివాసులు తెలిపారు అయితే తమ పాఠశాలకు చెందిన వీణ 583 మార్కులు, ఆనంద్ కిషోర్ 569 మార్కులు, అలేఖ్య 568 మార్కులతో ఉత్తమ మార్పులు సాధించారని వారికి అభినందనలు తెలిపారు.

## చైన్ స్నాచింగ్ పాల్పడుతున్న ముగ్గురు అరెస్ట్

హిందూపురం ఏప్రిల్ 23 ప్రభాతవార్త

హిందూపురంలో చైన్ స్నాచింగ్ పాల్పడుతున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక 2 టౌన్ పోలీస్ స్టేషన్లో బుధవారం మధ్యాహ్నం డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నందు వివరాలు వెల్లడించారు. గత నెల మార్చిలో జరిగిన చైన్ స్నాచింగ్ సంఘటన జరగగా వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పిఎస్ లలో కేసులో నమోదయ్యాయని డిఎస్పి తెలిపారు. పట్టణానికి చెందిన హఫీజుల్లా(19) ఈ మూడు చేసిన పాల్పడగా ఆటో డ్రైవర్ దాదా ఖలందర్ (25) ), లక్ష్మీదేవి (46) సహకరించారని తెలిపారు. విద్యానగర్లో ఒంటరిగా మార్నింగ్ వాక్ లో వెళ్లే మహిళలను గుర్తించి దాదా కలందర్ కు సమాచారం ఇవ్వగా హఫీజ్ తో చైన్స్ స్నాచింగ్ లు చేయించేవారు. ఆ తర్వాత దొంగ సొమ్మును పంచుకునేవారు. వీరి నుంచి 85 గ్రాముల బంగారం, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా హిందూపురం ప్రజలను ఉద్దేశించి డిఎస్పి మాట్లాడుతూ నేరాల నివారణ, విచారణకు సహకరించేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద రోడ్డు వ్యూ వచ్చేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు.

## పది పరీక్ష ఫలితాల్లో మండల టాపర్‌గా నితీష్ కుమార్ రెడ్డి

కంబదూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



నితీష్ కుమార్ రెడ్డి

కంబదూరు మండలం నూతిమడుగులోని ఆంధ్రప్రదేశ్ బాలుర గురుకుల పాఠశాలకు చెందిన నితీష్ కుమార్ రెడ్డి బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సత్తా చాటాడు. నితీష్ కుమార్ రెడ్డి 600 మార్కులకు గాను 586 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాడు. ఈ మేరకు పరీక్ష ఫలితాల వివరాలను మండల విద్యాశాఖ అధికారులు మదన్ మోహన్, విజయ్ కుమారి మీడియాకు తెలిపారు. మండల వ్యాప్తంగా 44 మంది విద్యార్థులు 500 లకు పైగా మార్కులు సాధించగా , 18 మంది విద్యార్థులు 550 కు పైగా మార్కులు సాధించినట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. 518 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 304 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం మండలంలో 58 శాతం మంది విద్యార్థులు పది పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటుకున్నారు.

## కంబదూరు వైసీపీ నేతలతో వైఎస్ జగన్ భేటీ

### మండలాలపై ఫోకస్ పెట్టిన వైకాపా అధినేత జగన్

కంబదూరు, ఏప్రిల్ 23 ,ప్రభాతవార్త

కంబదూరు మండలంపై మాజీ సీఎం జగన్ ఫోకస్ పెట్టారు. మండల పార్టీ నేతలతో నేడు ఉదయం 11 గంటలకు జగన్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో భేటీ కానున్నారు. పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేయడంతో పాటు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో వరుస సమావేశాలలో భాగంగా వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు, తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీలు, అనంతపురం జిల్లా కంబదూరు, తిరుపతి రూరల్ వైఎస్సార్‌సీపీ నేతలతో సమావేశం అవుతారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశానికి ఎంపీపీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలను ఆహ్వానించారు. వీరితో పాటు ఆయా జిల్లాలకు సంబంధించిన పార్టీ ముఖ్య నాయకులు కూడా హాజరుకానున్నారు.సార్వత్రిక ఎన్నికల్లో ఓటమితో తీవ్ర నిరాశలో ఉన్న పార్టీ నాయకుల్లో వైసీపీ అధినేత జగన్ ధైర్యం నింపుతున్నారు.

## లేపాక్షి మండలంలో 10వ తరగతిలో 76.36 శాతం ఉత్తీర్ణత

లేపాక్షి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మండల టాపర్‌గా నిలిచిన సిరివరం విద్యార్థిని రక్షిత

లేపాక్షి మండలంలోని 12 ప్రభుత్వ పాఠశాలల్లో 715 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 546 మంది ఉత్తీర్ణత సాధించి 76.36 శాతం ఫలితాలు సాధించినట్లు ఎంఇఒలు నాగరాజు, కుళ్లాయప్పలు తెలిపారు. ఎంజెపి ఏపి గురుకుల పాఠశాలలో 77 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 75 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సుందరరాజు తెలిపారు. ఓరియంటల్ పాఠశాలలో 83 మందికి 33 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని హెచ్ఎం వివిసి గిరి తెలిపారు. కొండూరు పాఠశాలలో 40 మంది విద్యార్థులకు 27 మంది ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం శేషగిరిబాబు తెలిపారు. చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75 మంది విద్యార్థులకు 45 మంది ఉత్తీర్ణత సాధించారని హెచ్ఎం చంద్రశేఖర్ పేర్కొన్నారు. లేపాక్షి కెజిబివిలో 37 మంది విద్యార్థినులకు గాను 35 మంది ఉత్తీర్ణులై 95 శాతం ఫలితాలు సాధించినట్లు ఎస్ఓ నీలిమ తెలిపారు. సిరివరం ఉన్నత పాఠశాలలో 60 మంది విద్యార్థులకు 48 మంది ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం రవిశంకర్ తెలిపారు. విజెడ్‌పి ఉన్నత పాఠశాలలో 44 మందికి 30 మంది ఉత్తీర్ణులయ్యారు. పులమతి పాఠశాలలో 70 మంది విద్యార్థులకు 48 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు హెచ్ఎం సుబ్బారావు తెలిపారు. కల్లూరు ఉన్నత పాఠశాలలో 23 మంది విద్యార్థులకు 16 మంది, ఉర్దూ ఉన్నత పాఠశాలలో 10 మందికి 7 మంది ఉత్తీర్ణత సాధించారని, లయలా లో ఉన్నత పాఠశాలలో 118 మందికి 13 మంది, అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 76 మందికి 75 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇది ఇలా వుండగా సిరివరం ఉన్నత పాఠశాలలో రక్షిత అనే విద్యార్థిని 591/600 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో తరుణ్‌నాయక్ 582 మార్కులు సాధించి రెండవ స్థానంలోను, ఎంజెపి గురుకుల పాఠశాల విద్యార్థి సతీష్‌కుమార్ 570 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచారు.

## వధూవరులను ఆశీర్వదించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు



నూతన దంపతులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి.హీరేహాళ్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. బుధవారం రాయదుర్గం పట్టణంలోని నేషనల్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బండి వారి పెండ్లి పిలుపుమేరకు ఆ సంక్షేమ సేవా సమితి సభ్యులు, మిత్రులతో కలిసి వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. బండి కృష్ణమూర్తి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు లీలాశ్రీ, మురళిలను దీవించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్థలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్ల బంధంతో ఒకటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు తెలిపారు. ఈ వివాహ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్, న్యాయసలహాదారులు న్యాయవాధి రవిచంద్ర, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నిరసన ప్రదర్శన

హిందూపురం ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ర్యాలీలో దీపిక, ఉషశ్రీ తదితరులు ఉగ్రదాడిపై

కాశ్మీర్లో మంగళ వారం జరిగిన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ హిందూపురం నియోజ కవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీపికా వేణు రెడ్డి ఆధ్వ ర్యంలో బుధవారం సాయంత్రం కొవ్వొత్తుల చేత పట్టుకుని నిరసన ప్రదర్శ న నిర్వహించారు. ఆపార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ, మడకశిర పార్టీ ఇంచార్జ్ ఈరలకప్ప హాజరయ్యారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఆహ్లాదకరమైన కాశ్మీర్‌లో పర్యటించేందుకు వెళ్లిన అమాయక యాత్రికులపై ఉగ్రవాదులు ధమనకాండ నిర్వహించి పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులను వెంటనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని, ఉగ్రవాదుల ఫ్యాక్టరీగా మారిన పాకిస్తాన్ ను ఉగ్రవాద దేశంగా ప్రపంచ ప్రజలకు గుర్తించేలా కృషి చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు, నాయకులు, కౌన్సిలర్లు కార్యకర్తలుపాల్గొన్నారు.

## పది ఫలితాల్లో శ్రీసాయియేసు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విజయకేతనం

చిలమత్తూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



రక్షితరెడ్డి , హర్షితారెడ్డి, చంద్రశేఖర్‌యాదవ్

10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మరోసారి శ్రీసాయియేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. బుధవారం విడుదలైన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో చదువుతున్న రక్షితరెడ్డి 589 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. రెండవ స్థానంలో ఇదే పాఠశాల చెందిన హర్షితారెడ్డి 585, మూడవ స్థానంలో ఇదే పాఠశాలకు చెందిన చంద్రశేఖర్ యాదవ్ నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి, పాఠశాల అధ్యక్షులు రాధా మాట్లాడుతూ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం చాలా సంతోషంగా వుందన్నారు. ప్రతి ఏడాది ప్రతి విద్యార్థిని ప్రోత్సహించే విధంగా పాఠశాల తరఫున ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతి అందచేయడం జరుగుతుందని అదేవిధంగా ఇప్పుడు కూడా మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి 15 వేలు, రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థికి 10 వేలు, మూడవ స్థానంలో నిలిచిన విద్యార్థికి 5 వేలు అందచేయడం జరుగుతుందన్నారు. శ్రీసాయియేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల క్రమశిక్షణకు ఉత్తమ విద్యా బోధనకు కట్టుబడి వుందని ఆ విధంగా పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దుతూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామన్నారు. ఇలాంటి ఫలితాలు భవిష్యత్తులో మరింత మెరుగుపరుచుకుంటామన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ పాఠశాల తరఫున వారు శుభాకాంక్షలు తెలియచేశారు.

## 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టేకులోడు విద్యార్థులు

చిలమత్తూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ఆర్.స్పందన, పి.భానుశ్రీ, డి.కీర్తన

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో మండలంలోని టేకులోడు మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మొత్తం 78 మంది విద్యార్థులకు గాను 75 మంది విద్యార్థులు పాసై 96.15 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో ఆర్.స్పందన 587/600 మార్కులతో మొదటి స్థానం సాధించగా పి.భానుశ్రీ 576 మార్కులతో రెండవ స్థానం, డి.కీర్తన 573 మార్కులతో మూడవస్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శోభారాణి తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శోభారాణితో సిబ్బంది అభినందించారు. విద్యార్థులు ఇంత మంచి మార్కులు సాధించడంలో అహర్నిశలు శ్రమించిన సిబ్బందిని ప్రిన్సిపాల్ అభినందించారు.

## మే 4న పద్మభూషణ్ బాలయ్యకు భారీ సన్మానం

హిందూపురం ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మైదానాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ రమేష్, మాజీ చైర్మన్ అనిల్ తదితరులు

పద్మభూషణ్ అవార్డును పొందిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు వచ్చే నెల 4 తేదీన హిందూపురంలో పెద్ద ఎత్తున సన్మానం నిర్వహించేందుకు స్థానిక తెలుగుదేశం నాయకులు సన్నాహాలు చేపట్టారు. ఈ మేరకు స్థానిక ఎంజీఎం క్రీడ మైదానంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ రమేష్, మాజీ చైర్మన్ అనిల్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సముద్రాల సురేంద్ర, పిఏ బాలాజీ, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్ మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు తదితరులు పరిశీలించారు. ఈనెల 28న ఢిల్లీలోజరిగే కార్యక్రమంలో పద్మభూషణ్అవార్డును బాలయ్య అందుకోనున్నారని వారుతెలిపారు. ఈసందర్భాన్ని పరిష్కరించుకొని హిందూపురం తెలుగు దేశంపార్టీ ఆధ్వర్యంలో పద్మభూషణడుకు ఘనంగా పౌరసన్మాన కార్యక్రమాన్ని మే4న ఏర్పాటుచేస్తున్నట్లు తెలుగుదేశంనాయకులు పేర్కొన్నారు. సభాస్థలిఏర్పాట్లు, బారికెట్లు అమర్చడం, వాహనాలపార్కింగ్ వంటివి ఎలా చేయాలని అందుకు సంబంధించిన ప్రదేశాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ సినీ రంగానికి తెలుగు ప్రేక్షకులకు తన అద్భుతమైన నటన చాతుర్యంతో ఎన్నో విజయవంతమైన సినిమాలు అందించి ప్రేక్షకులకు వినోదాన్ని పంచిపెట్టారు సందేశాత్మమైన చిత్రాలు ద్వారా గొప్ప సందేశం అందించారు. తన నటనను మెచ్చి కేంద్ర ప్రభుత్వం పద్మ భూషణ్ అవార్డు ఇవ్వడం హిందూపురం ప్రజలకు గర్వకారంగా భావిస్తూ హిందూపురం పుర ప్రజలచే పౌర సన్మాన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని పేర్కొన్నారు.

## హిందు సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త

కాశ్మీర్ లోనే పెహల్గంలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఉగ్రవాదుల దాడి నిరసిస్తూ హిందూపురంలో హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం భారీ ర్యాలీ జరిగింది. పార్టీలకతీతంగా వందలాదిమంది కాగడాలను చేత పట్టుకొని స్థానిక చిన్న మార్కెట్ సర్కిల్ నుంచి ప్రదర్శన ప్రారంభించారు. మెయిన్ బజార్, గాంధీ చౌక్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ కు చేరుకుని నాయకులు మాట్లాడి ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండించారు. దశాబ్దాలుగా టెర్రరిజాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ కు బుద్ధి చెప్పాలని ప్రభుత్వాన్ని కోరారు. పాకిస్తాన్ డౌన్ డౌన్.. హిందువుల ఐక్యత వర్ధిల్లాలి.. భారత్ మాతాకు జై అంటూ నినాదాలు చేశారు. ఉగ్రదాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని వారి ఆత్మ శాంతికోసం ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్రకార్యవర్గసభ్యులు రమేష్ రెడ్డి, ఆ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మున్సిపల్ కౌన్సిలర్ అంజలి, చారుకీర్తి, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కె.వి చలపతి, శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాయల్‌గోపాల్, వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటరమణప్ప, వైటీపీ శ్రీనివాసులు మొదలగు వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో బాలికలదే హవా

**డి. హీరేహాళ్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** బుధవారం వెలబడిన పదవ తరగతి ఫలితాల్లో బాలికలు హవా కొనసాగించారు. డి.హీరేహాళ్ మండల పరిధిలో తొమ్మిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒకటి కజీబీవి, ఒకటి ఎంజెపి, బాల మేధావి ఉన్నత ప్రైవేట్ పాఠశాలలు నుండి విద్యార్థులు సాధించిన ఫలితాలను ఎంఈఓ 2 సనోవర్‌బాష తెలిపారు. పది పరీక్షల్లో మొత్తం 12పాఠశాలల నుండి 634మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 324మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, మరో 310మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని ఎంఈఓ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. మండలంలో పదవ తరగతిలో ప్రథమ స్థానం ఎంజెపి విద్యార్థిని దివ్య 583మార్కులు సాధించి ప్రథమ శ్రేణి సాధించిందని, డి.హీరేహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శాంతి 578మార్కులతో ద్వితీయ శ్రేణి సాధించగా, కల్యం లోని బాల మేధావి ప్రైవేట్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జిహ్నా 572మార్కులతో తృతీయ శ్రేణి సాధించిందని ఎంఈఓ చెప్పారు. నాలుగవ స్థానంలో బాల మేదావి ఉన్నత పాఠశాలకు చెందిన సుకృత 565మార్కులు, చంద్రశేఖర్ 565మార్కులు, పాండురంగ 563మార్కులు, డి.హీరేహాళ్ ఎంజెపి పాఠశాలకు చెందిన కీర్తిన 565మార్కులు, అకిత 565మార్కులు సాధించి నాలుగవ స్థానంలో నిలిచారని ఎంఈఓ చెప్పారు. ఈ పదవ తరగతి ఫలితాలలో 12పాఠశాలల్లో 51.10శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ఆయన వివరించారు.

# ఉరవకొండతో సత్యసాయికు విడదీయరాని బంధం..!!

- సత్యనారాయణరాజు సత్యసాయిగా అవతార ప్రకటన చేసింది ఇక్కడే
- నేడు సత్యసాయిబాబా వర్ధంతి సందర్భంగా 'వార్త' ప్రత్యేక కథనం









బాబా ధ్యానం చేసిన రాతిగుండుపై బాలసాయి విగ్రహానికి పూజలందించిన దృశ్యం, ధ్యాన మందిరంలోని సత్యసాయి, షిర్డిసాయి చిత్రపటాలు, బాబా నివసించిన ఇళ్లు శిధిలమైపోగా మళ్లీ పునఃనిర్మించిన దృశ్యం, ఎస్.కె.ఉన్నత పాఠశాలలోని బాబా చదువుకున్న ప్రదేశంలో చిత్రపటముంచి పూజలు జరుపుతున్న దృశ్యం

ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ప్రపంచ దేశాలకు ప్రేమ తత్వాలను చాటుతూ, కలియుగ దైవంగా కొలువబడిన భగవాన్ సత్యసాయిబాబాకు ఉరవకొండతో విడదీయరాని బంధం ఉంది. సత్యనారాయణరాజుగా తల్లిదండ్రులు పెట్టిన పేరుతో పిలువబడిన ఆయన తన 14వ యేట భవబంధాలను వీడి తనను సత్యసాయి అవతారంగా ప్రకటించుకున్నది ఉరవకొండలోనే. బాబా 'వర్ధంతి' సందర్భంగా 'వార్త' పాఠకులకోసం ప్రత్యేక కథనం. 1926 నవంబర్ 23న పుట్టపర్తిలో వెంకమరాజు, ఈశ్వరాంబ దంపతులకు జన్మించిన సత్యనారాయణరాజు తన విద్యాభ్యాసం ఉరవకొండలోనే సాగించారు. స్థానిక కరిబసవస్వామి బోర్డు ఉన్నత పాఠశాలలో పండితుడిగా పనిచేస్తున్న సోదరుడు శేషమరాజు వద్ద వుండి స్థానిక పాఠశాలలో విద్యాభ్యాసం సాగించారు. ఆసమయంలోనే మౌనంగా వుండటం, తనకు ఇష్టమైనప్పుడు పాఠశాలకు సమీపంలోని అబ్కారి ఇన్స్‌పెక్టర్ బంగళా ఆవరణంలోని పెద్ద రాతి గుండుపై కూర్చునేవారని సమాచారం. 8వ తరగతి చదువుతూ 1940 అక్టోబర్ 20న పాఠశాలకు వెళ్లిన ఆయన తిరిగి వస్తూ ఇంటి వద్దకు రాగానే తన చేతిలోని పుస్తకాల సంచిని ఇంటిలోపలికి విసిరేసి "మాయ వీడినది, నేను సత్యనారాయణుడను కాను, నేను నా కర్తవ్యాన్ని నిర్వహించాల్సి వుంది, నన్ను నా భక్తులు పిలుస్తున్నారు, నేను వెళ్తున్నానంటూ" వెళ్లి అబ్కారి ఇన్‌స్పెక్టర్ బంగళా ఆవరణలోని రాతిగుండుపై కూర్చుండిపోయారు. 14 సంవత్సరాల బాలుడు ఈవిధంగా మాట్లాడటం విని శేషమరాజు భార్య ఆశ్చర్యం చెంది వారించే యత్నించారు. అయితే ఆయన ఎంతవారించినా వినకుండా వెళ్లి రాతిగుండుపై ధ్యానంలో మునిగిపోయారు. భవబంధాలు వీడి తన భక్తుల కోసం నిర్వహించాల్సిన కర్తవ్యం కోసం వెళ్తున్నానని వెళ్లిన ఆయన విషయం ఉరవకొండ ప్రజలకు తెలిసి భక్తులు మెల్లమెల్లగా ఆయన కూర్చున్న స్థానం వద్దకు చేరుకోసాగారు. భక్తులకు మానవజాతిని అసత్యం వైపు నుండి సత్యంవైపుకు, చీకటి నుండి వెలుగువైపుకు నడిపించే గురుచరణములను పూజించి దుర్భరమైన సంసార సాగరాన్ని దాటడానికి ప్రయత్నించడని ప్రభోదిస్తూ తొలిసారిగా "మానస భజరే గురు చరణం" అన్న భజన గీతాన్ని భక్తులతో ఆలపింపజేశారు. సత్యనారాయణ రాజు అవతార ప్రకటన విషయాన్ని శేషమరాజు ద్వారా తెలుసుకున్న తల్లిదండ్రులు ఉరవకొండకు చేరుకుని బాబాను అతికష్టం మీద ఒప్పించి జన్మస్థలమైన పుట్టపర్తికి తీసుకెళ్లారు. ఆయన అక్కడ నుండి ప్రేమతత్వాన్ని చాటి దేశవిదేశాల్లో సైతం కోట్లాది మంది భక్తులను సంపాదించుకున్నారు. బాబా ధ్యానం చేసిన రాతి గుండకు ఉరవకొండలో ఆలయాన్ని నిర్మించి అందులో బాలసాయి విగ్రహాన్ని ప్రతిష్టించి, భజన మందిరాన్ని నిర్మించి భక్తులు నాటి నుండి నేటి వరకు కూడా పూజలు నిర్వహిస్తున్నారు. అయితే బాబా అంతర్యాణం అయేంతవరకు ఒక్కసారి కూడా ఉరవకొండకు రాలేదని తెలుస్తుండగా గత 2006, జనవరి 1వ తేదిన స్థానిక బాబా ధ్యానమందిరంలో శ్రీవారి పాదపీఠంపై సత్యసాయి పాదముద్రికలు కనబడటంతో భక్తులు ఆ వింతను చూసి అబ్బురపోయి మంత్రముగ్దులయ్యారు. బాబా జీవించిన ఉన్న సమయంలో ఇక్కడికి రాలేకపోయి ఉంటేనేం ఆయన చల్లనిచూపు ఈ ప్రాంతంపై వుందని నమ్ముతున్నారు. ఆదృశ్యాన్ని ఫోటోగా బంధించి ప్రతినిత్యం పూజలు జరుపుతున్నారు.

03ATP23_03ATP23.qxd 24-04-2025 AM 12:09 Page 1



# పుస్తక పఠనంతోనే మానవ మేధస్సు అభివృద్ధి

## - రెడ్ క్రాస్ సొసైటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఈ.శంకర్ గౌడ్

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

పుస్తక పఠనంతోనే మానవ మేధస్సు అభివృద్ధి చెందుతుందని రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఈ.శంకర్ గౌడ్ తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా పిటిసి గ్రౌండ్ ముఖద్వారం దగ్గర జెవివి పుస్తక వారోత్సవాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్ వచ్చిన తర్వాత ప్రజలలో పుస్తక పఠన ఆసక్తి పూర్తిగా తగ్గిపోయిందని, నేటి సమాజంలో పుస్తకాలు చదివే వాళ్లు బాగా తగ్గిపోయారని ఇది చాలా ప్రమాదకరమని అన్నారు. మనకు అవసరమైన సంక్షిప్త సమాచారం కేవలం పుస్తకాల ద్వారా మాత్రమే లభిస్తుందని అలాకాకుండా ఎవరో చెప్పిన విషయాన్ని నిజమని నమ్మడం ద్వారా చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. పుస్తక పఠనం ద్వారా విషయాన్ని తెలుసుకోవడమే కాకుండా మానవ మేధస్సు అభివృద్ధికి కూడా ఎంతో దోహదపడుతుందన్నారు. కావున చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు ప్రతి ఒక్కరూ విధిగా పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ విషయంలో జెవివి నగర కమిటీ చేస్తున్న ఈ ప్రయత్నం అభినందించదగ్గ విషయమని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 23 నుంచి 30 వరకు గల ఎనిమిది రోజులపాటు జెవివి ఆధ్వర్యంలో పుస్తక వారోత్సవాలు నిర్వహిస్తున్నా మని ప్రజలతో పుస్తకాలను చదివించడమే ఈ కార్యక్రమం ముఖ్య ద్యేయమని రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ సాకే భాస్కర్ తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మరో మూడు రోజులు పాటు ఇక్కడే ఈ ప్రదర్శన ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ నాయకులు కృష్ణమోహన్, ప్రజా సంఘాల నాయకులు రామిరెడ్డి, బాల కృష్ణ, ఎస్కేయు విశ్రాంత అధ్యాపకులు కె.మల్లికార్జునరెడ్డి, జెవివి నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం.రామిరెడ్డి, కె.వీర రాజు నాయకులు తిరుపాలు, లక్ష్మీనారాయణ, ప్రసాద్‌రెడ్డి, రామకృష్ణ, ఎర్రిస్వామి, ముత్యాలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేసిన దృశ్యం

## 10వ తరగతి ఫలితాల్లో మినర్వ విద్యార్థుల విజృంభన


విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ తదితరులు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

స్థానిక అశోక్ నగర్‌లోని మినర్వా పాఠశాలలోని విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అఖండ ఫలితాలను సాధించారు. ఇందులో 500 మార్కులుపైగా 17 మంది సాధించారు. వీరిలో వరుసగా బి.రెనీలా ప్రియా-596, సి.పరిణిత -579, షేక్ మహ్మద్‌గౌస్-577, తేజశ్విని-571, పి.హుస్సేన్ -571, కె.చరిత-563, కె.వర్షిత్-561, జెసి బిందు-55, శాన్వి-553, ధరణి -550, షేక్ లుక్మాన్-546, మనిశ్రీసాయి-540, సింధూర-523, తౌసిఫ్ 521, హైందవి-510, సానియా తస్లీమ్-505, చందన-504 మార్కులతో ఉత్తమ పలితాలు సాధించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి పూల గుచ్చాలతో సత్కరించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రమశిక్షణ, పట్టుదల శ్రద్ధ ఇది ఉన్నత విజయానికి సోపానాలని, విద్యార్థులు ఈ సుగుణాలను అలవర్చుకోవాలని సూచించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించి సత్కరించారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అగ్రస్థానంలో శ్రీ చైతన్య అనంతపురం జోన్ విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అనంతపురం జోన్ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు 6 మంది 596 మార్కులతో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచారని ఆ సంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. రోహిత్‌సాయి 596, రెసిడెన్షియల్ క్యాంపస్-3కు చెందిన వికాస్‌రెడ్డి 596, ఐపీఎల్ క్యాంపస్‌కు చెందిన లక్ష్మి చాతుర్య 596, గుంతకల్లు 3 బ్రాంచ్‌కు చెందిన దీక్షిత్ 596, హిందూపురం బ్రాంచ్‌కు చెం దిన శోభిక లక్ష్మి 596, గోరంట్ల బ్రాంచ్‌కు చెందిన వివేకానంద రెడ్డి 596 సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారని తెలియజేశారు. ఈ విజయం సందర్భంగా విద్యార్థులకు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి విద్యార్థులతో విజయోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ విశ్వనాథ్, సమీనా ఖాన్, తబస్సుమ్, వెంకటేష్, నరేష్, పర్వీన్ భాను, నేత్రావతి, శాంత, శ్రీదేవి, రాధిక, కరీం, కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, తిరుమలేష్, నాగభూషణం, ఇర్షాద్, డీన్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఏజిఎం సుబ్బారెడ్డి

## ఎస్ఎస్‌సిలో మాంటిస్సోరి ప్రభంజనం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

స్థానిక సంగమేష్ నగర్, గుత్తిరోడ్‌లో మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఎస్ఎస్‌సి ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. ఎస్.గానశ్రీ 585, సిబి తన్విష్ చరణ్, డి.హృదయ్ వికాష్ తేజ 582, డి.నీలాచలం 580, పి.శ్రీవిజ్ఞ, పి.తరుణ్‌రాజ్ 577, కె.చరిత, డి.అఫ్రానిమ్ర 576, ఎన్.భవిత 575, జి.పూజిత, 574, వై.వర్షిత, బి.శివలాస్య 573, వి.భావన, కె.రుషిత, ఎ.తేజ విశ్వత్ 570 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబ రచగా 550 మార్కులు, ఆపైన 34 మంది, 500 మార్కులు ఆపైన 81 మంది విద్యార్థులు రాణించగా, ప్రథమ శ్రేణిలో 91 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సి.సూర్య నారాయణరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాలల కార్యదర్శి కె.మాధవి, ప్రిన్సిపాల్స్, కె.పద్మావతి, ఎ.రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మీణ వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో విజయకేతనం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

స్థానిక మూడవ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో 2024-25 విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులతో హవా కొనసాగించారు. కె.రోహిని-575, యు.వరుణ్ సందేష్-574, ఎస్. మహ్మద్ ఆరిజ్-571, కె.శ్రావణి-552, జె.జశ్వంత్-549, బి.మనిచరణ్ -538, ఎం.పవన్‌కుమార్-535, కె.రమేష్- 535, ఎం.పవన్ కుమార్ -531, డి.మహిందర్-528, సి.దివ్యాంజలి-524 పాస్ పర్సెంటేజ్ 91.3 తో తెలుగులో 98.2, హిందీ 100, ఇంగ్లీష్ 100 మ్యాథమెటిక్స్ 93.1, సైన్స్ 98.2, సోషల్ 100గా సాధించారని తెలియజేశారు. విద్యార్థులు సాధించిన ప్రతిభను స్కూల్ డైరెక్టర్లు ఎంపీ శ్రీనివాసులు, కరుణాకర్ బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ జి.లావణ్య రామ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఎంతో ఆనందంగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులుకు మిఠాయిలు పంచి, బాణాసంచా కాల్చి సంబరాలను జరుపుకున్నారు.


అధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

## ఆకులేడులో చలివేంద్రం ఏర్పాటు

శింగనమల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆకులేడు గ్రామం పంచాయితీలో సచివాలయం వద్ద ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వడ్డే రామాంజినేయులు, రహంతుల్లా, పంచాయితీ కార్యదర్శి నరసింహారెడ్డి, సచివాలయ ఉద్యోగులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.


చలివేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

## 10లో ఎస్ఆర్ విద్యా సంస్థల ప్రతిభ

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

బుధవారం వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎస్ఆర్ ప్రైమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించి నట్లు ప్రిన్సిపాల్ వి.రాజేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌ని, ఉపాధ్యాయులను జోన్ ఇన్‌చార్జ్ ఎం.శివకుమార్, ఛైర్మన్ ఎన్.వరదరెడ్డి, డైరెక్టర్లు ఎన్.సంతోష్‌రెడ్డి, ఎన్.మధుకర్‌రెడ్డి అభినందించారు. అదే విధంగా విద్యార్థులను ఆశీర్వదించారు. 550కిపైగా 9 మంది, 500 పైగా 39 మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో డీన్ రాధాకృష్ణ, ఏజీఎం వెంకటేశ్వర్లు, సి.జగన్‌మోహన్‌రెడ్డి, సి.కల్పన, ప్రిన్సిపాల్స్ వి.రాజేష్, కాలేజ్ ప్రిన్సిపాల్ కె.జగదీష్‌బాబు, ఎం.భవాని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ప్రిన్సిపాల్, పాఠశాల ప్రతినిధులు

## క్యాంపస్ డ్రైవ్‌లో 22 మంది ఉద్యోగాలకు ఎంపిక

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

స్థానిక ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో కళాశాలకు చెందిన 22 మంది తృతీయ సంవత్సరం విద్యార్థులు ఉద్యోగాలు పొందారని కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. క్యాంపస్ డ్రైవ్‌లో టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, కియా అనుబంధ సంస్థ గ్లోవిస్ ఇండియా ప్రైవేట్ లిమి టెడ్‌కు చెందిన కంపెనీ ప్రతినిధులు విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహి ంచి ఎంపికై న విద్యార్థులకు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఎం పికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ డా.సి.సోమశేఖరరెడ్డి అభినందించారు. ఈ క్యాంపస్ డ్రైవ్‌లో కంపెనీ ప్రతినిధులు ఇమ్రాన్, ప్రశాంత్, కళాశాల ప్రిన్సి పాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్, ఏవో.శ్రీనాథ్, ప్లేస్మెంట్ అధికారి యస్. సాయిరామ్, తృతీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఉద్యోగాలకు ఎంపికైన అధ్యాపకులతో కళాశాల ప్రతినిధులు

## ఎస్ఎస్‌సి ఫలితాల్లో లక్ష్మి హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ఎస్ఎస్‌సి ఫలితాల్లో పాతూరు లోని లక్ష్మి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు అధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించినట్లు కరస్పాం డెంట్ ఎం.మధుసూదన్ రెడ్డి తెలిపారు. టి.మోహనశ్రీ-594, సి.గీతిక- 594, ఆర్.రుత్విక్ పవన్‌రెడ్డి-594, కె.హఫ్సానా ఫర్దూస్-593, బి.మహ్మద్ రెహాన్-593, బి.లలిత్‌కు మా ర్‌రెడ్డి-593, ఎస్.దివిజెష్‌రెడ్డి -592 సాధించినట్లు తెలిపారు. 590 కిపైగా 7 మంది, 580కిపైగా 39 మంది, 570కిపైగా 67, 560కిపైగా 97 మంది, 550కిపైగా 117మంది మార్కులు సాధించినట్లు తెలియజేశారు. ఈ సందర్భ ంగా ఇంతటి విజయాన్ని సాధించ డానికి కృషి చేసిన ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులను అభినందించి, విద్యార్థులను ఆశీర్వదించారు.



అధిక మార్కులు సాధించిన విద్యార్థులు

## 10వ తరగతిలో జిల్లాలో ఉత్తమ ఫలితాలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లాలో 15 పాఠశాలలు ఉన్నాయని, వాటిలో 2024-25లో 1229 మంది విద్యార్థులు 10వ తరగతి చదువుతున్నట్లు బుధవారం విడుదలైన పరీక్ష ఫలితాలలో బి.ఆర్.అంబేద్కర్ గురుకుల విద్యార్థులు మంచి మార్కులు సాధించి 89.91శాతం ఉత్తమ ఫలితాలు లభించాయని ఉమ్మడి జిల్లాల సమన్వయ అధికారి (డిసిఓ) కె.జయలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉమ్మడి జిల్లాలోని హిందూపురం బాలికల పాఠశాల 100శాతం రిజల్ట్ సాధించినట్లు తెలిపారు. మిగతా వాటిలో 5 పాఠశాలలు 96 శాతంపైన సాధించారన్నారు. 91 శాతంపైన 4 పాఠశాలలకు వచ్చిందని తెలిపారు. డా.బిఆర్.అంబేద్కర్ గురుకులాలలో గరిష్ట మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు జి.పూజశ్రీ 587, ఎ.వరుణ్ ఆదిత్య 587, కె.కావ్యశ్రీ 586, ఎస్.తరుణ్‌నాయక్ 582, వి.భానుప్రసాద్ 582, బి.మధులత 580 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధజంచడంలో కృషి చేసిన విద్యార్థులు, ప్రిన్సిపాల్స్, బోధన, బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులకు ఉమ్మడి జిల్లాల డిసిఓ కె.జయలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కె.జి.బి.వి లో 88శాతం ఉత్తీర్ణత

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 23 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తీర్ణులై 88% సాదిం చినట్లు ప్రిన్సిపాల్ నాగవేణి ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తీర్ణులైన వారి అం దరికి శుభాకాంక్షలు తెలిపారు. కెజిబివి పాఠశాల్లో పదవతరగతి లో 36 మంది పరీక్షలు రాశారు ఇందులో 32 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాదించారు. 36మంది విద్యార్థుల్లో డి.హసిని 557/ 600, ఎస్.యేసుకుమారి 546/ 600,టి ప్రనీత 543/600 మార్కులు సాదించించినట్లు తెలిపారు.


కెజిబబివి లో అదిక మార్కులు సాదించిన విద్యార్థినులు

## రైతు కుటుంబంలో సరస్వతి పుత్రిక

బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

పదో తరగతి ఫలితాల్లో బుక్క రాయ సముద్రం మండల పరిదిలోని పసులూరు గ్రామానికి చెందిన విద్యార్థిని సి.గీతిక అరుదైన రికార్డు సాదించింది. ఫలితాల్లో 594/ 600 మార్కులు సాదించడంతో పలు వురు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ విద్యార్థి తల్లిదండ్రులు సి.బయపరెడ్డి వ్యవసాయం మీద ఆదారపడి జీవనం చేసుకొనుచున్నాడు. ఈ విద్యార్థి బుక్కరాయసముద్రం మండలంలోని ప్రవేట్ పాఠశాలలో మం డల టాఫర్‌గా నిలిచారు. అనంతపురం పట్టణంలోని గుత్తి రోడ్డునందు ఉన్న లక్ష్మిసెనర్జి పాఠశాలలో చదువుచున్నది. వారి ఇంట సరస్వతి పుత్రిక పుట్టిందని పలువురు అబినందనలు తెలిపారు.


విద్యార్థి గీతిక కు స్వీట్ తినిపిస్తున్న తల్లిదండ్రులు

# క్రీడా స్ఫూర్తితో జీవితంలో అనేక విజయాలను సాధించాలి

## - టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ - క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన వర్కింగ్ జర్నలిస్ట్ టీం

పామిడి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

క్రీడా స్ఫూర్తితో జీవితంలో అనేక విజయాలను సాధించాల్సిన అవసరం ఎంతైనావుందని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుదవారం జరిగిన సమ్మర్ కూల్ క్రికెట్ టోర్నమెంట్‌ను గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానశిక ఉల్లాసాన్ని ఇస్తాయని తెలిపారు. క్రీడల అభివృ ద్ధికి తోడ్పాటును అందిస్తామన్నారు. ప్రతి మనిషిలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీయటానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. క్రీడా పోటీల్లో గెలుపోటములను సమానంగా తీసు కుని విజయం వైపుగా అడుగులు వేయాలని సూచించారు. ప్రభుత్వా సుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు పూజారి లక్ష్మిదేవి మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందిస్తామని తెలియ జేశారు. అనం తరం జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో మొదట టాస్ గెలిచిన వర్కింగ్ జర్నలిస్ట్ టీం ఫీల్డింగ్‌ను ఎంచుకోగా బ్యాటింగ్ చేసిన ఓషియన్ లెవెన్స్ టీం 10 ఓవర్లకుగాను 84 పరుగులు తీయగా తదనంతరం బ్యాటిం గ్ చేపట్టిన వర్కింగ్ జర్నలిస్ట్ టీం 8 ఓవర్లకు 85 పరుగులు సాధించి ప్రత్యర్థి టీంపై గెలుపొంది మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌ను అందుకుంది. వర్కింగ్ జర్నలిస్ట్ టీం మేనే జర్లు గద్దల మల్లికా ర్జున, రౌతుల నాగరాజు, కత్రిమల సుబ్బు మాటాడుతూ ఇక్కడ జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో వర్కింగ్ జర్నలిస్ట్ టీం గెలుపొందటం శుభప రిణామం అంటూ ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని కెప్టెన్ భీమాచౌదరీ, శివప్రసాద్, రాచేపల్లి శ్రీనివా సులు, సూర్యనారాయణ, రమణ, బాలాజీలకు సూచించారు. క్రికెట్ టోర్న మెంట్‌లో విజయాన్ని సాదించిన వర్కింగ్ జర్నలిస్ట్ టీంకు టిడిపి, బిజేపి, జనసేన పార్టీ నాయకులు, పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజే శారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయ కులు బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవ, కరూరు శివశంకర్, బొమ్మా మోహన్, వెంకటేష్‌చౌదరీ, కాయల మహేష్, జనసేనపార్టీ అద్యక్షులు ధనుం జయ, బిజేపి నాయకులు, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ఎర్రి స్వామి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


వర్కింగ్ జర్నలిస్ట్ టీం సభ్యులతో టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్


క్రికెట్ టోర్నమెంట్‌ను బ్యాటింగ్ చేసి ప్రారంభిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్.


విజయం సాధించిన వర్కింగ్ జర్నలిస్ట్ టీం సభ్యులకు అభినందనలు తెలుపుతున్న పూజారి లక్ష్మిదేవి

# పహల్గాంలో ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య

## - మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన వర్కింగ్ జర్నలిస్ట్ క్రికెట్ టీం సభ్యులు

పామిడి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాలకులపై ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్యగా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అభివర్ణించింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం జరిగిన సమ్మర్ కూల్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న వర్కింగ్ జర్నలిస్ట్ టీం సభ్యులు మ్యాచ్‌కు ముందు ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి రెండు నిమిసాలు మౌనం పాటించారు. ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఘటనలో ప్రాణాలను కోల్పోయిన కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని అకాక్షిస్తున్నట్లు తెలిపారు. అమాయక ప్రజలు పర్యాటకులను టార్గెట్ చేసుకుని వారిపై ఉగ్రవాదులు కాల్పులు జరపడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో 27 మంది మృతి చెందగా అందులో ఇద్దరు విదేశీయులు ఉండటం బాధాకరం అని ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అణచివేస్తూ ఈఘాతుకానికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ టీం మేనేజర్లు గద్దల మలికార్జున, రౌతుల నాగరాజు, కత్రిమల సుబ్బు, కెప్టెన్ భీమాచౌదరీ, శివప్రసాద్, రాచేపల్లి శ్రీనివాసులు, సూర్యనారాయణ, రమణ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.


ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతున్న వర్కింగ్ జర్నలిస్ట్ టీం.

# ఆస్తిని కాజేసి.. కన్న కొడుకే గెంటేశాడు న్యాయం చేయాలని వృద్ధ దంపతులు వేడుకోలు

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

తమ పేరుమీద ఉన్న ఆస్తినంతా కాజేసిన కన్న కొడుకే తమను కాదని బయటకు గెంటేశాడని వృద్ధ దంపతులు వై.సి. నారాయణరెడ్డి, చెన్నమ్మలు కన్నీటిపర్యంతమయ్యారు. బుధవారం నగరంలోని రుద్రంపేటలో గల తన రెండవ కుమారుని స్వగృహంలో మీడియాతో వారికి జరిగిన అన్యాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తనది కాట్నేకాలువ గ్రామమని, వ్యవసాయం చేసుకుంటూ దాదాపు 100 ఎకరాలు భూమిని సంపాదించానన్నారు. తనకు ముగ్గురు కొడుకులు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారన్నారు. తన ఆస్తిని తన ముగ్గురు కొడుకులకు సమానంగా రాయించి ఇచ్చి, తన పేరు మీద కూడా కొంత ఉంచుకున్నట్లు చెప్పారు. అంతేకాకుండా తనకు రెండు ఇళ్లు కూడా ఉన్నాయన్నారు. తన చిన్న కుమారుడు కేశవరెడ్డి వద్ద మేమిద్దరం ఉంటున్నామని, ఇంటి బాడుగులు కేశవరెడ్డి తీసుకు నేవాడన్నారు. బిజినెస్ కోసం ఇంటిని తనఖా పెడతానని చెప్పాడని, అలాగే ఆస్తిలో ఏదో తగాదా ఉందని చెప్పడంతో ఆలోచించకుండా సంతకాలు చేశామన్నారు. రెండేళ్లు గడిచిన తర్వాత తమను బయటకు గెంటేశాడని బోరున విలపించారు. కన్న తల్లిదండ్రులని చూడకుండా చేయి చేసుకున్నాడని, గొంతు నులిమాడని, ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స కూడా చేయించుకున్నట్లు వైసీ నారాయణరెడ్డి ఆరోపించారు. ఇదే విషయంపై ఆర్డీవోను, పోలీసులను ఆశ్రయించి నప్పటికీ తనకెలాంటి న్యాయం జరగలేదని వాపోయాడు. ఇప్పటికైనా పోలీసులు, రెవెన్యూ ఉన్నతాధికారులు తమ భూమిని, ఇంటిని ఇప్పించేలా చూడాలని వేడుకున్నారు.


విలేకర్లతో మాట్లాడుతున్న వృద్ధ దంపతులు

## మండల టాపర్‌గా పి.సంధ్య

శింగనమల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన 10వ తరగతి పరీక్ష ఫలితా ల్లో సలకం చెరువు విద్యార్థిని పి.సంధ్య 554 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిందని ఎంఈఓ నరసింహరాజు పేర్కొన్నారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల ం చేస్తూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 76 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 44 మంది విద్యార్థులు పాసయ్యారని, 32 మంది విద్యార్థులు ఫెయిల్ అయి 57 శాతం ఉ త్తీర్ణత సాధించినట్లు పాఠశాల టాపర్‌గా హరికృష్ణ 525, ఎం షేక్షావలి 518తో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ హై స్కూల్ సోదనపల్లిలో 28 మంది పరీక్షకు హాజరు కాగా 15 పాసై 13 మంది ఫెయిల్ అయి 53 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పి.సృతి 521 మొదటిస్థానంలో నిలిచిందన్నారు. సి.వర్షిని 501 ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్ సలకం చెరువు 32మంది హాజరు కాగా 14 మంది పాసై 18 మంది ఫెయిల్ అయి 43 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పిసంధ్య 554 మొదటిస్థానంలో సత్తీష్‌కుమార్ 514 ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. తరిమెల 66 మంది హాజరు కాగా 28 మంది పాసై 38 మంది ఫెయిల్ అయి 42 శాతం ఉత్తీర్ణత సాధించారు. అఫ్రిన్ 516 మొదటి స్థానం, కె.హిందు 493 ద్వితీయ స్థానం, వెస్ట్ నర్సాపురం 18 మంది హాజరు కాగా 10 మంది పాసై 8 మంది ఫెయిలై 55 శాతం ఉత్తీర్ణత సాధించారు. లీలావతి 524, ప్రణయ్‌కుమార్ 497, ఆకులేడు 17 మంది హాజరు కాగా 10 మంది పాసై 7 ఫెయిలై 58 శాతం ఉత్తీర్ణత సాధించారు. హజీరా 454, కౌలేశ్వరి 445, సిబి పల్లి 29 మంది హాజరు 16 మంది పాసై 13 మ ంది ఫెయిలై 55 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పి.సింధు 446, ప్రియా 431, పెరవలి 14 మంది హాజరు కాగా 6 మంది పాసై 8 మంది ఫెయిలై 42 శాతం వచ్చింది. అనుశ్రీ 412, గౌతమి 377, కెజిబివి శింగనమల 36 మందికిగాను 15 మంది పాసై 21 మంది ఫెయిల్ 41 శాతం ఉత్తీర్ణతసాధించారు. స్రిత 473, రూపకల 452, ఎన్‌జెపి బిసిడబ్ల్యూఆర్ (గర్ల్స్) 77 మంది హాజరు కాగా 56 మంది పాసై 19 మంది ఫెయిలై 74 శాతం ఉత్తీర్ణత సాధించారు. బి.వాసవి 558, ఎం ప్రణయసాయి 554, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ 170 మంది 168 మంది పాసై ఇద్దరు ఫెయిల్ 98 శాతం ఉత్తీర్ణత సాధించారు.


పి.సంధ్య 554/600

## జూనియర్ కళాశశాలల అధ్యాపకులకు శిక్షణ తరగతులు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

2025-26 నూతన విద్యా సంవత్సరం ఇంటర్మీడియెట్ కొత్త సిలబస్‌ను ప్రవేశ పెట్టడం, ప్రశ్నాపత్రం విధానంలో చేసిన మార్పులపై ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్, గెస్ట్ జూనియర్ లెక్చరర్స్‌కు అవగాహనా శిక్షణా సదస్సును అనంతపురం జిల్లా కేంద్రంలోని కె.ఎస్.ఆర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఈ నెల 24 నుంచి మే 5 వరకు నాలుగు దశలలో నిర్వహజంచడం జరుగుతుందని జిల్లా వృత్తి విద్యాధికారి వెంకటరమణనాయక్, ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ నాగరత్నమ్మలు తెలిపారు. మొదటి దశలో 24, 25లలో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ, రెండవ దశ 28, 29 మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, మూడవదశలో మే 2, 3 జువాలజీ, హిస్టరీ, ఎకనామిక్స్, సివిక్స్, నాలుగో దశ మే 5, 6 కామర్స్, సంస్కృతంలో ఓరియెంటేషన్ ప్రోగ్రాం నిర్వహించి అధ్యాపకులకు అవగాహన కల్పించనున్నారు.

## జిల్లా స్థానం పెరిగింది...ఉత్తీర్ణత శాతం తగ్గింది

**( మొదటి పేజీ తరువాయి )** డీఈవో ఎం.ప్రసాద్ బాబు తెలిపారు. మే 19 నుండి 28వ తేదీ వరకు పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పరీక్షలకు ఈనెల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు అపరాధ రుసుం లేకుండా, రూ.50 అపరాధ రుసుముతో మే 1 నుండి 18వ తేదీ వరకు ఫీజు సంబంధిత పాఠశాల హెచ్‌ఎం ద్వారా చెల్లించాలన్నారు. మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులు పైన రూ.125లు, మూడు అంత కన్నా తక్కువ సబ్జెక్టులకు రూ.110లు, మైగ్రేషన్ కోసం రూ.80 రుపాయిలను సంబంధిత వెబ్‌సైట్‌లోని పాఠశాల లాగిన్ ద్వారా అప్లికేషన్లు అప్లోడ్ చేసి రుసుము చెల్లించాలని డీఈవో ఎం.ప్రసాద్ బాబు, ఏసి హెచ్.గోవిందనాయక్ తెలిపారు.

## పాత నేరస్తుల బైండోవర్

అనంతపురం వైద్యం ఏప్రిల్ 23 ప్రభాతవార్తాటు సారా తయారు చేస్తూ అరెస్టు కాబడి శిక్ష అనుభవించిన పాత నేరస్తులను ఎక్సైజ్ శాఖ అధికారులు గుర్తించి స్థానిక ఎమ్మార్వో వద్ద బైండోవర్ చేశారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండలం గొరి దిండ్ల ముట్టాల, వేపచెర్ల ఎగువ తండా గ్రామాలలో నాటు సర తయారీ అనుమానిత ప్రాంతాలను ఎక్సైజ్ శాఖ అధికారులు పరిశీలించారు. గతంలో నాటు సారా కేసుల నిందితుల ఇళ్లను పరిసరాలను పరిశీలించి వారు ఎలాంటి ఎక్సైజ్ నేరాలకు పాల్పడకుండా ఎమ్మార్వో వద్ద బైండోవర్ చేశామని ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై జాకీర్ హుస్సేన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు


తాండా వాసులకు అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

## పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య

నంతపురం వైద్యం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

జమ్మూ కాశ్మీర్ లో పర్యటిస్తున్న పర్యాటకులపై ఉగ్రదాడి పెరికిపంద చర్య అని జనసేన పార్టీ నాయకులు ఆక్షేపించారు. ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన 28 మంది పర్యాటకులకు సంతాప సూచకంగా సప్తగిరి సర్కి ల్లోని పార్టీ కార్యాలయం వద్ద కొవ్వొ త్తుల ర్యాలీ చేపట్టారు. జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం మూడు రోజులు సంతాప దినాలు ప్రకటించి పార్టీ జెండాను అవతనం చేశారు. ఈ కార్యక్రంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా కార్యదర్శిలు సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యద ర్శిలు జయమ్మ, అవుకు విజయ కుమార్, నగర ఉపాధ్ యక్షుడు జక్కి ఆదినారా య ణ, నగర ప్రధా న కార్యదర్శి లు మేదర వెంకటేష్, హిమామ్ హుస్సేన్, నగర కార్యదర్శులు విశ్వనాథ్, కుమ్మర మురళి, సంపత్ నగర సహాయ కార్యదర్శి నెట్టికంటి హరీష్, మంగళ కృష్ణ, కార్యక్రమాల కమిటీ సభ్యుడు సంతోష్ మరియు వీరమహిళలు అనసూయ, మంజుల, శరణ్య నాయకులు చిరు, వెంకటసాయి, బళ్లారి అనిల్, హిద్దూ, ప్రసాద్, హరి, వంశీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు


కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న జనసేన పార్టీ నాయకులు

**CHANGE OF NAME**

Under the instruction of my client Anumpalli Sunkaiah S/O (Late) Anumpalli Anjinaiah, 85 Years Residing at 1/74 OC Colony, Amidyala (V & P.O), Uravakonda (Teh), Anantapur (D), 515822 Andhra Pradesh, It is Brought to the notice of public for general that actual name of my client is Anumpalli Sunkaiah as per his Aadhaar Card records. Where as it was mistakenly shown as. A Sunkanna in his Son's Army records. It is declared that name A Sukanna and Anumpalli Sunkaiah are one and the same person.

**N ANANDA,** Advocate

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**E-TENDER NOTICE FOR CUSTOM PROCESSING**

E-Tenders are invited **"FROM REPUTED AND EXPERIENCED CUSTOM PROCESSORS FOR FIXING RATE CONTRACT FOR CUSTOM PROCESSING, PACKING OF VARIOUS TYPES OF SEEDS PRODUCED DURING RABI 2024-25.** The tender documents may be downloaded from NSC website www.indiaseeds.com or https://indiaseeds.enivida.com. The last date for submission of tender is **07.05.2025 at 03.00 P.M. and will be opened on same day at/after 03.30 P.M.** The detailed terms and conditions can be seen from tender documents.
Any changes will be placed only on NSC web-site www.indiaseeds.com.

**No. Engg 2(01)/Rabi-2024-25 /NSC: HYD/25-26**
**DATED: 23.04.2025**

**(GAJANAND SINGH)**
**REGIONAL MANAGER**

# నిజాయితీగల అధికారులపై కక్ష సాధింపు చర్యలు తగవు

## - రాజకీయ కక్షలో భాగమే డీజీపీస్థాయి అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టు
## - విలేఖరులతో ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

నిజాయితీగల అధికారులపై రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని అందులో భాగంగానే డీజీపీ స్థాయి అధికారి అయిన పీఎస్ఆర్ ఆంజినేయులు అరెస్టు చేశారని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పాలనా వైఫల్యాలు, అవినీతి, అక్రమాలపై ప్రజల దృష్టిని మరల్చ డానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనకు అలవాటైన డైవర్షన్ పాలిటిక్స్‌ను పదేపదే అమలు చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వంలో ఇంటలిజెన్స్ చీఫ్‌గా పీఎస్ఆర్ ఆంజినేయులు నిజాయితీగా పనిచేశారని అలాంటి వ్యక్తిపై కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలు ప్రారంభించిందని తద్వారా నిజాయితీపరులైన అధికారుల్లో అలజడి సృష్టించాలని యత్నిస్తోందని ఇది మంచి సాంప్రదాయం కాదని ఎమ్మెల్సీ హితవు పలికారు. రాజధాని కాంట్రాక్టు సంస్థల నుంచి ముడుపులు స్వీకారం, హామీలు అమలు చేయకపోవడం, కోట్ల రూపాయలు విలువైన భూములను కారుచౌకగా సూట్‌కేసు కంపెనీలకు ధారాదత్తం చేయడం వంటి చర్యలపై ప్రజల్లో వ్యక్తమవుతున్న ఆగ్రహాంను డైవర్ట్ చేయడం కోసం ఇటువంటి డర్టీ పాలిటిక్స్‌కు చంద్రబాబు తెరతీశారన్నారు. గత ప్రభుత్వంలో ఇంటలిజెన్స్ చీఫ్‌గా పనిచేసిన పీఎస్ఆర్ అంజినేయులుని అరెస్టు చేయడం చూస్తుంటే ఈ కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ రాజ్యాంగం పేరు తో ఎటువంటి అరాచకాలకు పాల్పడుతుందో అర్థం చేసుకోవచ్చన్నారు. చంద్రబాబు, లోకేష్ చేత నెత్తిన కిరీటం పెట్టించుకోవాలని తహ తహలాడుతూ తప్పుడు కేసులు పెడుతున్న వారంతా భవిష్యత్తు గురించి ఒకసారి ఆలోచించు కోవాలని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగ బద్ధంగా పనిచేస్తున్న అధికారులపై ప్రభు త్వంలో కొందరి మెప్పు కోసం ఇలాంటి తప్పుడు కేసులు బనాయించి అధికారులను బలి పశువులను చేయడం సమంజసం కాదని ఇకనై నా ఇలాంటి వాటిని పక్కనపెట్టి ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు మేలు చేయాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి సూచించారు.



ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

# టీడీపీ కూటమి ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరిస్తోంది

## అనంతలో గళమెత్తిన కలం యోధులు

అనంతపురం వైద్యం ఏప్రిల్ 23 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరిస్తూ మీడియాపై దాడులు తెగబడుతుందని పలువురు జర్నలిస్టు సంఘం నాయకులు ఆక్షేపించారు. ఏలూరులోని సాక్షి కార్యాలయం పై స్థానిక ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అనుచరులు దాడి చేసి కంప్యూటర్లు ఇతర సామాగ్రిని ధ్వంసం చేసిన ఘటన నిరసిస్తూ బుధవారం జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో క్లాక్ టవర్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం దగ్గర జర్నలిస్టుల నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలు జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ పత్రికలు, ప్రసార మాధ్య మాలు స్వేచ్ఛగా పనిచేయగల సమాజంలోనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లు తుంది. కూటమి ప్రభుత్వంలో జర్నలిస్టులపై బెదిరింపులు, కేసులు నమోదు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రాష్ట్రంలో అరాచకాలను ప్రశ్నిస్తున్న ఒదుకు కూటమి ప్రభుత్వం కక్ష కట్టిందని, చంద్రబాబు రెడ్ బుక్ అరాచకాల ను వెలుగులోకి తెస్తున్న ఖిసాక్షిఖి పత్రికపై టీడీపీ కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది. నిజాన్ని నిర్భయంగా ఎత్తి చూపడంతో భరించలేక తప్పుడు కేసులకు ఒడిగడుతూ కుట్ర రాజకీయాలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీయూ డబ్ల్యూజే గౌరవా ధ్యక్షుడు రాచమల్లు భోగేశ్వరరెడ్డి, జాప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అనిల్ కు మార్ రెడ్డి సాక్షి దినపత్రిక బ్యూరో గుండం రామ చంద్రా రెడ్డి, ఎడిషన్ ఇంచార్జ్ మహేశ్వ రరెడ్డి సాక్షి టీవీ కరస్పాం డెంట్ శివారెడ్డి మన అనంతపురం మాస పత్రిక ఎడిటర్ తోట నాగ రాజు, సీనియర్ జర్నలిస్ట్‌లు శ్రీకాం త్, గుంటిమురళీకృష్ణ, బాలకృష్ణ మంజు నాథ్, రమణారెడ్డి, నగేష్, ఎల్లప్ప, ఫోటోగ్రాఫర్ భాష, శంకర్, మీడియా ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వరయ్య, సెక్రెటరీ సుధాకర్‌లు సంఘీభావం తెలిపారు.



గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు)

# టౌన్ బ్యాంకు డిపాజిటర్లకు రూ.4.20 కోట్లు చెల్లింపులకు డీఐసీజీసీ అనుమతి

## - తొలి విడతలో 1,120 మంది డిపాజిటర్లకు చేకూరనున్న ప్రయోజనం - మిగిలిన 3,665 మంది డిపాజిటర్లు ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉంది - విలేఖరుల సమావేశంలో లిక్విడేటర్, జిల్లా సహకార అధికారి ఇ.అరుణకుమారి

ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు డిపాజిటర్లు 1,120 మందికి 4,20,30,645 రూపాయలను చెల్లించడానికిగాను డిపాడిట్ ఇన్సూరెన్స్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) అనుమతులు మంజూరు చేసిందని బ్యాంకు లిక్విడేటర్, జిల్లా సహకార అధికారి ఇ.అరుణకుమారి తెలిపారు. పట్టణంలోని గాంధీ బజార్‌లోగల బ్యాంకులో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డీసీవో వివరాలు వెల్లడించారు. డీసీవో ఇ.అరుణ కుమారి మాట్లాడుతూ బ్యాంకుకు చెందిన 4,811 మంది డిపాజిటర్లకు 20-07-2024 వరకు వడ్డీతో కలిసి 5,92,58,828 రూపాయలు చెల్లించాల్సి ఉండగా డీఐసీజీసీకు అనుమతుల కొరకు ప్రతిపాదించడం జరిగిందన్నారు. దీంతో 5 లక్షల రూపాయలలోపు డిపాజిటర్లకు తొలి విడతగా 1,120 మందికి 4,20,30,645 రూపాయలు చెల్లింపులకు అనుమతులు మంజూరు అయ్యాయన్నారు. ఈకేవైసీ పూర్తి కాకపోవడంతో 3,665 మంది డిపాజిటిర్లకు సంబంధించిన మొత్తం 88,95,731 రూపాయలు మంజూరు పెండింగ్‌లో ఉందని ఈకేవైసీ పూర్తి కాగానే రెండో విడతలో ఆ మొత్తం చెల్లింపునకు కూడా అనుమతులు వస్తాయన్నారు. 5 లక్షల రూపాయల కంటే ఎక్కువ డిపాజిట్ కల్గినవారు బ్యాంకులో 26 మంది ఉండగా వారికి 83,32,452 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని నిబంధనల మేరకు 5లక్షల రూపాయల కంటే తక్కువ డిపా జిట్ కల్గిన వారందరికీ తొలి ప్రాధాన్యతగా చెల్లిం పులు పూర్తి అయిన తరువాత మిగులును బట్టి వారికి మిగిలిన మొత్తాలు చెల్లింపులు చేసే అవ కాశం ఉంటుందన్నారు. డిపాజిటర్లకు డీఐసీ జీసీ నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు (ఇతర వ్యాణిజ్య బ్యాంకు ఖాతా) డిపాజిట్ మొత్తాలను జమ చేస్తుందన్నారు. ఇందుకోసం డిపాజిటర్లు ఒరిజి నల్ బాండ్లను, బ్యాంకు డిపాజిట్ పుస్తకా లను, ఆధార్, ప్యాన్, ఇతర బ్యా ంకు ఖాతా సంఖ్యను ఐఎఫ్‌సీ కోడ్‌తోసహ బ్యాంకు పాసుపుస్తకం జిరాక్స్ లను టౌన్ బ్యాంకులో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు అందజేసి సహకరించాలన్నారు. తొలి విడతలో చెల్లింపులకు అనుమ తులు వచ్చిన డిపాజిటర్ల పేర్లను బ్యాంకు నోటీసు బోర్డులో ప్రదర్శించడం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో డీసీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బాబా ఫకృద్దీన్, సీఈవో కె.వేదమూర్తి తదితరులు ఉన్నారు.



అరుణకుమారి

# పది పరీక్షలలో సూర్యవిద్యానికేతన్ ఉత్తీర్ణత ప్రభంజనం

## మడకశిర మండల టాపర్ సూర్యవిద్యానికేతన్ విద్యార్థిని

మడకశిర ఏప్రిల్ 23 ప్రభాతవార్త; మండల పరిధిలోని బుళ్లసముద్రం గ్రామంలోని సూర్య విద్యానికేతన్ విద్యార్థులు బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలతో ప్రభంజనం సృష్టించింది. 12 మంది విద్యార్థులు 500 మార్కులు పైబడి సాధించారు. 600 మార్కులకు గాను జే.ఏ. చిత్ర 592, హెచ్.మౌనిక 586, ఏ.పి.స్నేహ 585, జే.ఏ.తిరుమల 577, ఎస్.విజయశ్రీ 555, బి.కార్తీక్ 550, పి.సోమేగౌడ్ 548, జే.మహేశ్వరి 540, ఏ.మనుదీప్ 539, జి.మహేష్‌బాబు 530, వై.మంజునాథ్ 519, ఈ.సాయినాథ్‌గౌడ్ 512 లను సాధించి సూర్యవిద్యానికేతన్‌కు మంచి పేరు సాధించి పెట్టారని కరస్పాండెంట్ మల్లికార్జున రెడ్డి తెలియజేశారు. అత్యుత్తమ ఫలితాలు సాధించి నందుకు పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాచ బృందానికి విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.



జే.ఏ.చిత్ర. హెచ్.మౌనిక. ఏ.పి.స్నేహ, జే.ఏ.తిరుమల, ఎస్.విజయశ్రీ.

# విజేతలకు వేదిక..వాగ్దేవి

## ః మండలంలో మొదటి మూడు అత్యున్నత స్థానాలు వాగ్దేవివే..!
## ః 500 మార్కులు పైగా సాధించినవారు 48 మంది విద్యార్థులు

యాడికి(తాడిపత్రి), ఏప్రెల్ 23, ప్రభాతవార్తః

జిల్లాలో మారుమూల ప్రాంతంలో దశాబ్దాల తరబడి విద్యావంతులను తీర్చిదిద్దుతున్న వాగ్దేవి ఉన్నత పాఠశాల మరోసారి తన విజయ ఢంకాను మోగించింది. బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో వాగ్ధేవి ఉన్నత పాఠశాల తనదైన చెరగని ముద్రను వేసి విజేతలకు వేదికగా నిలిచింది. 500 మార్కులకు పైబడి 48 మంది విద్యార్థులు సాధించడంతో పలువురి ప్రశంసలు అందుకుంది. వీరిలో చేనేత కుటుంబాలకు చెందిన పామిశెట్టి సోహిత్ 594 మార్కులు, సి.లిఖిత 592 మార్కులు, యాతం హరిణి 591 మార్కులు సాధించడంతో మండలంలో మూడు అగ్రస్థానాలు వాగ్ధేవి పాఠశాలే దక్కించుకుంది. 550 మార్కులకు పైగా 22 మంది సాధించడంతో పాటు 98 శాతం ఉత్తీర్ణతతో మండల స్థాయిలో వాగ్దేవి ఉన్నత పాఠశాల అగ్రస్థానంలో నిలిచింది. విద్యార్థుల కృషికి, ఉపాధ్యాయుల అంకితభావానికి మా ఫలితాలే నిదర్శనమని, విద్యార్థుల తల్లిదండ్రుల ఆదరణతోనే ఈ సత్ఫలితాలు సాధ్యమవుతున్నాయని కరస్పాండెంట్ రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. తాలూకా స్థాయిలో తనదైన ప్రత్యేక స్థానాన్ని నిలుపుకున్న వాగ్ధేవి ఉన్నత పాఠశాల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశంసలు వ్యక్తం చేస్తు న్నారు. మండల విజేతలుగా నిలిచిన విద్యార్థు లకు మిఠాయిలు పంచిపెట్టి హర్షాతిరేకాలు వ్యక్తం చేసుకున్నారు.



ప్రతిభావంతులను ప్రశంసిస్తున్న కరస్పాండెంట్ శివప్రసాద్‌రెడ్డి





విజయ సంకేతాన్ని చూపుతున్న యాడికి మండల టాపర్స్

# జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రదాడి హేయమైన చర్య

## - రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్



ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో మంగళవారం జరిగిన ఉగ్రదాడిని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సామాజిక మాధ్యమం వేదికగా తీవ్రంగా ఖండించారు. సమాజంలో సాటి మనుషులపట్ల ఇలా అమానుషంగా ప్రవర్తించడం హేయమైన చర్యని అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పో యిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన చంద్రమౌళి, మధుసూదన్‌లతోపాటు ఇతర ప్రాంతాలకు చెందిన వారి మృతిపట్ల మంత్రి పయ్యావుల కేశవ్ సంతాపం తెలియజేశారు.

# క్రిష్ణవేణి ఇంగ్లీస్ మీడియం స్కూల్ ప్రభంజనం

అనంతపురం ఏప్రిల్ 23 ప్రభాతవార్త

నగరంలో రెవెన్యూ కాలనీలోని పంచముఖ ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన వున్న క్రిష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ బుధవారం విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో 99శాతం ఉత్తీర్ణత సాధించింది. 32 మంది విద్యా ర్థుల్లో 15 మంది విద్యార్థులు 500 మార్కులు పైగా సాధించారు. వీరిలో డి.ఉషశ్రీ 588 /600, ఎన్.మహబూబ్‌బాషా 587 /600, విష్ణువర్ధన్‌రెడ్డి 576/600, పి.అప్సానా 572/600, కె.అమరనాథ్ 570/600లు సాధిం చారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ లక్ష్మణ్‌రావుతో కలిసి సంబరాలు చేసుకున్నారు.



డి.ఉషశ్రీ, ఎన్.మహబూబ్‌బాషా, విష్ణువర్ధన్‌రెడ్డి



పి.అప్సానా, కె. అమరనాథ్

# రికార్డు సృష్టించిన శ్రీశారద నగర పాలక విద్యార్థినులు

## - 10లో రికార్డు ఫలితాలు

అనంతపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్తబ్యూరో

స్థానిక శ్రీశారద నగర పాలక ఉన్నత పాఠశాల విద్యార్థినీలు 10వ తరగతి పరీక్షల్లో రికార్డు సృష్టించారు. ఆ పాఠశాల విద్యార్థులు 79 శాతం మంది ఉత్తీర్ణులు కావడంతో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఆనందంతో మునిగిపోయారు. అనంతపురం నగరంలోని మొదటి రోడ్డులో ఉన్న శ్రీశారద నగర పాలక ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది 10వ తరగతి పరీక్షలకు 235 మంది హాజరు కాగా 180 మంది ఉత్తీర్ణులయ్యారు. 235 మంది విద్యార్థినీల్లో ఫస్ట్ క్లాస్‌లో 133 మంది, సెకండ్ క్లాస్‌లో 29 మంది, థర్డ్ క్లాస్‌లో 7 మంది పాస్‌కాగా, ఆరు మంది విద్యార్థినీలు ఆప్‌సెంట్ అయ్యారు. మొదటి శ్రేణిలోనే అధిక శాతం విద్యార్థులు పాస్ కావడంతో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు కూడా ఆనంద డోలికల్లో మునిగిపోతున్నారు. 10వ తరగతిలో 600 మార్కులకు జి.తనిశ్రీ అనే విద్యార్థినీకి 591 మార్కులు, కె.అమోగ 586, తనుజ 580, ఇ.రమ్య 576 మార్కులు రావడం విశేషం. శ్రీశారద నగర పాలక ఉన్నత పాఠశాలలో మంచి ఫలితాలు రావడం పట్ల ఆ పాఠశాల ప్రధానోపాధ్యురాలు రమాదేవి, ఇతర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. నగరంలోని మొదటి రోడ్డులో శ్రీ శారద నగర పాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ందరూ బాలికలే. ఆ స్కూల్ క్రమశిక్షణలో మేటి. క్రమశిక్షణతో పాటు చదువు సంధ్యల్లో కూడా ఆ పాఠశాల రికార్డు సృష్టిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో ఆ పాఠశాలలో విద్యార్థినీలను చేర్పించే ఒదుకు తల్లిదండ్రులు పోటీ పడుతుం టారు. పెద్ద ఎత్తున ఫీజులు చెల్లించి ప్రైవే ట్ స్కూల్లలో తమ పిల్లలను చేర్పిం చలేక ఎందరో పేద, మధ్య తరగతి విద్యార్థినీలను ఈ స్కూల్‌లో చేర్పిస్తుంటారు. విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యా యులు క్రమశిక్షణతో చదువు చెప్పడం వల్ల 10వ తరగతిలో మంచి ఫలితాలు వచ్చాయని విద్యార్థినీల తల్లిదండ్రులు కూడా అభిప్రాయ పడుతున్నారు.



ఎక్కువ మార్కులు సాధించిన జి.తనుశ్రీ, కె.అమోఘ, ఇ.రమ్య

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీలో ఎమ్మెల్యే సింధూరరెడ్డి

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :

కడుపునిండా పట్టెడు అన్నం పెట్టే రైతు బాగుండాలని వారి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అన్నారు. స్థానిక విద్యుత్ కారా ్యలయం వద్ద బుధవారం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు 30 మంది రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర మాట్లాడుతూ... రైతుల కళ్లలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం అన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పెండింగ్‌లో లేకుండా త్వరగా రైతులకు మంజూరు అయ్యే లా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన 10 మాసాల్లోనే నియోజకవర్గ వా ్యప్తంగా సుమారు 150 ట్రాన్స్‌ఫార్మర్లను రైతులకు అందించామన్నారు. అదనంగా మరో 200 ట్రాన్స్‌ఫార్మర్ల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. అవి కూడా మంజూరు అవుతా యన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రైతుల సంక్షేమాన్ని విస్మరించిందని, రైతులు ఉరికొయ్యలకు వేలాడిన ఘటనలు అనేకం అని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి విమర్శించారు. ఇది రైతులకు మేలు చేసే ప్రభుత్వం అని రైతులు గుర్తుపెట్టుకోవాలన్నారు. అనంతరం ఓడిసి, నల్లమాడ, అమడగూరు మండలాలకు చెందిన రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఏడిఏ ఓబు ళేసు, ఏఈ చంద్రా నాయక్, మండల కన్వీనర్లు జయచంద్ర, గోపాల్‌రెడ్డి, శివశంకర్, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, జోన్ ఫైవ్ ఇన్‌చార్జ్ నరసింహులు, నాయకులు తుమ్మల మహబూబ్‌బాష, మాజీ కో అప్షన్ నిజాం, జెరిపిటి అంజినప్ప, ఆర్‌ఎంపి జాకీర్ అహ్మద్, రాజారెడ్డి, ఇడగుట్ట ఆంజనే యులు, బాలక్రిష్ణారెడ్డి, గంగాద్రి, బోర్ రమణ, అంజిన్‌రెడ్డి, సాంబ శివారెడ్డి, బిజెపి మండల పార్టీ కన్వీనర్ వీరాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



ట్రాన్స్ ఫార్మర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం

## - అర్జీలకు తక్షణ పరిష్కారం చూపండి
## - గ్రీవెన్స్‌లో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త : ప్రజల ఎటువంటి ఇబ్బంది కలుగకుండా జవాబుదారీగా పనిచేద్దామని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అధికారులకు పిలుపునిచ్చారు. స్థానిక ఐటిఐలో నల్లమాడ, ఓడిసి, అమడగూరు మండలాల ప్రజల సమస్యల పరి ష్కారం కోసం ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పలు సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రజలు సుమారు 238 అర్జీలు ఎమ్మెల్యే సింధూర, ఆర్డీఓ సువర్ణ, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలకు సమర్పించారు. భూ సమస్యలు, త్రాగునీరు, ఉపాధి హామీ పనులు కల్పించాలని, సీసి రోడ్లు, విద్యుత్, హౌసింగ్ సమస్యలపై ఎక్కువ అర్జీలు ప్రజలు సమరి ్పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణ పరిష్కారం చూపాలని, ఎందకు పరిష్కరించలేక పోయాం అర్జీ దారునికి సవివరంగా తెలియచేయాలని అధికారయంత్రాగానికి సూచించారు. అందరూ జవాబు దారిగా పనిచేస్తే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించవచ్చునన్నారు. వచ్చే ్చ గ్రీవెన్స్‌లో అవే సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఓడిసి, అమడగూరు, నల్లమాడ తహశీల్దార్‌లు, ఎంపీడిఓలు, ఇరిగేషన్ డిఈ గంగాధరం, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

# ప్రతి ఒక్కరూ పుస్తకాల చదవడం అలవర్చుకోవాలి

## - పుస్తకాలు మనిషి మేదస్సును పెంచుతాయి
## - ప్రపంచ పుస్తక దినోత్సవం కార్యక్రమంలో వక్తలు వెల్లడి

అనంతపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త బ్యూరో

తల వంచుకొని నన్ను చూడు నిన్ను తల ఎత్తుకొనే విధంగా చేస్తా అని పుస్తకం అంటుంది అని, పుస్తకాలు స్నేహితునీ లా ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ పుస్తకాలను చదవడం అలవర్చుకోవాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రతి ఇంట్లో మంచి పుస్తకాలు ఉండటం వలన ఆ ఇంట్లో వాటిని చదవడం ద్వారా మంచి ఆలోచనలతో ఆ కుటుంబం తాము సంతోషంగా ఉండటమే కాకుండా సమాజం సంతోషంగా ఉండటానికి ఎంతో తోడ్పడతాయని, మహిళలు మంచి పుస్తకాలు చదవడం ద్వారా ఆ కుటుంబం బాగుపడుతుంది అని వక్తలు అభిప్రాయాలను తెలియజేశారు. స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కామని రవి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవం కార్యక్రమం స్థానిక పోలీస్ కాంప్లెక్స్ లోనీ స్ఫూర్తి బుక్ హౌస్ వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో కామనీ రవిశేఖర్ రెడ్డి, స్ఫూర్తి బుక్స్ అధినేత వేణు గోపాల్ రెడ్డి , వార్త బ్యూరో ఇన్‌చార్జ్ భోగేశ్వర్ రెడ్డి, ఇతర ముఖ్యులు శేష సాయి రాజు, ఆశ్రయ క్రిష్ణ రెడ్డి, నల్లపరెడ్డి, కరుణాకర్ రెడ్డి, చెన్నకేశవులు, శ్రీనివాసులు, శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలో పహల్గాంలోని బైసరన్‌లో ఉగ్రవాదుల దాడి లో మరణించిన వారి ఆత్మ శాంతి కొరకు రెండు నిముషాలు మౌనం పాటించారు. సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో వక్తలు మాట్లాడుతూ.. సమాజంలో మంచి ఆలోచనలు పంచాలని భక్తి, ఆధ్యాత్మిక, వ్యక్తిత్వ పుస్తకాలను స్ఫూర్తి బుక్స్ హౌస్‌లో ఏర్పాటు చేశారు అన్నారు. వ్యక్తిగతంగా వ్యక్తిత్వ వికాసంతోపాటు కుటుంబ విలువలు, సామాజిక భాద్యత, పెద్దల పట్ల గౌరవం, దేశ అభిమానం, మన సంస్కృతి పట్ల అవగాహన, మంచి అలవాట్లు కలిగిన పుస్తకాలు ఇక్కడ దొరుకుతాయి అన్నారు. భాగవతం, రామాయణం, మహాభారతం, పురాణాలు, ఇతిహాసాలు, వేమన పద్యా లు, శతకాలు మానవుని జీవితాన్ని ప్రభావితం చేస్తాయి అని, పుస్తకాలు చదవడం ద్వారా మెదడు లో చనిపోయిన కణాలు తిరిగి పునరజీ వనం పొందుతాయని అధ్యక్షులు కామని రవి శేఖర్ రెడ్డి, ఇతర వక్తలు తెలిపారు.



మాట్లాడుతున్న రవిశేఖర్‌రెడ్డి

# ఉగ్ర దాడిని నిరసిస్తూ వైసిపి కొవ్వొత్తుల ర్యాలీ

అనంతపురం సిటీ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

జమ్ముకశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రదాడులను నిరసిస్తూ వైఎస్ఆర్ సిపి నేతలు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు వైసిపి శ్రేణులు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించి ఉగ్రవాదుల దాడులను ఖండించారు. ఉగ్రవాదులు అమానుషంగా సామాన్యులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి వారి ప్రాణాలు గైకొనడం దురదృష్టకరమని పేర్కొన్నారు. బాధితులకు బాసటగా దేశమంతా సంఘీభావంగా నిలవాల్సి న ఆవస్యకత ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ అనుబంధ సంఘాల నేతలు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపి శ్రేణులు

# ఉగ్రవాద దాడి పిరికి పందె చర్య

## - బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

అనంతపురం సిటీ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడి పిరికి పందెల చర్య అని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్ మహదాలో జరిగిన జరిగిన ఉగ్రదాడిని నిరశిస్తూ బిజెపి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ.. ఇండియన్ ఆర్మీ దుస్తుల్లో వచ్చి మతాలు అడుగుతూ హిందువు అని అవుతూనే వారిపై కాల్పులు జరపడం దురదృష్టకరమన్నారు. అమాయకపు ప్రజలపై జరిగిన దాడిని యావత్ దేశం ఖండిస్తోందన్నారు.

# ఉగ్రమూకలు భారీ మూల్యం చెల్లించక తప్పదు

## -వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

కాశ్మీర్‌లో అమాయక ప్రజలను కాల్చి చంపిన ఉగ్రవాదులు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించక తప్పదని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిపై వైసిపి జిల్లా అద్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. ఉగ్రదాడిలో పర్యటకులు మరణించడం బాదాకమని వారి కుటుంబానికి సాను భూతిని వ్యక్తం చేస్తూ గాయపడ్డ వారు త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. పహల్గామ్‌లో ఉగ్రదాడులు దేశమంతా కలచివేస్తోందని బాధ్యులపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. బాధిత కుటుంబానికి ప్రజలంతా బాసటగా నిలుస్తూ కుల మతాలకు అతీతంగా దేశ ప్రజలంతా ఐక్యతగా నిలవాల్సి న ఆవస్యకత ప్రస్తుత సందర్భంలో ఎంతైనా ఉందన్నారు.




వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు

బత్తలపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండలంలోని ఈదుల ము ముస్టూరు గ్రామంలో శ్రీ సీతారాముల హనుమ, వినాయక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ద్వజ స్తంభం ఏర్పాటు, సీతారాముల విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ ఆహ్వానం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఎంపీ తెలియజశారు. గ్రామంలో అందరూ కలిసికట్టుగా ఉండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేసుకోవాలని తెలియజేశారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ కి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అనంతపురం వాల్మీకి డైరెక్టర్ ఈశ్వర్, ప్రభుత్వ హాస్పిటల్ నెంబర్ నరసిం హులు, రైల్వే డిఆర్ఎం నెంబర్ శివప్రసాద్, సాంబ, హేమంత్, గంటాపురం జగ్గు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



శ్రీరాముని విగ్రహానికి మొక్కుతున్న పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ



విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ